నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

బుధవారం | 27 నవంబర్ 2024 | www.navatelangana.com

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



పిబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. బొల్లారం పాత మున్సిపల్ కార్యాలయం దగ్గర పిబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఫ్రీ హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బొల్లారంలో ఉన్న ప్రతీ గర్భిణీ ఈ హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పీబీఆర్ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్స్ కృష్ణకాంత్ రెడ్డికి, శ్రీవీణకి, హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం శ్రీకాంత్ రెడ్డి, విధ్యకాంత్ రెడ్డి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో బిక్షపతి స్వామి పూజలు

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామ శివారులో నెలకొల్పిన పెద్దమ్మతల్లి ఆలయంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి స్వామి మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయం ఆవరణలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అయన పాల్గొని ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వంచ నారాయణ, మాజీ ఎంపీపీ జోగు బాలయ్య, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఆకుల రాంబాబు, అయ్యప్ప స్వాములు ప్రతాప్ గౌడ్ స్వామి, జిన్నా విజయ్ కుమార్ స్వామి, బీఆర్ఎస్ నాయకులు జహంగీర్ రెడ్డి, నాగిరెడ్డి, మల్లేశం, సత్యనారాయణ, సోమప్ప, సత్యం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.8.47కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- ఇప్పటివరకు 'అందోల్'లో రూ.600కోట్ల పనులు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

నవతెలంగాణ-జోగిపేట



ఆందోల్, పుల్కల్ మండలాల్లో రూ.8.47 కోట్ల పలు అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపనలు చేశారు. పుల్కల్ మండలంలోని కోడూరు చౌరస్తా రోడ్డు నుంచి కొండారెడ్డిపల్లి చౌరస్తా రోడ్డు(వయా బొమ్మారెడ్డిగూడెం) నిర్మాణానికి రూ.4.69 కోట్ల నిధులతో చేపడుతున్న పనులకు కోడూరు చౌరస్తా రోడ్డు వద్ద శంకుస్థాపనలు చేశారు. అందోల్ మండల పరిధిలోని డాకూర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి చౌరస్తా రోడ్డు (వయా మాసాంపల్లి) వరకు రూ.2.38 కోట్లతో చేపడుతున్న పనులకు శంకుస్థాపనలు చేశారు. రోళ్లపహాడ్ గేట్ నుండి రోళ్లపహాడ్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి 1.40 కోట్లతో రోళ్లపహాడ్ గేటు వద్ద శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 13 రోడ్ల అభివృద్ధికి ఇటీవల ప్రభుత్వం సుమారు రూ.25.08 కోట్లు కేటాయించిందన్నారు. రోడ్ల అభివృద్ధితో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుం దన్నారు. వీలైనంత వేగంగా పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యం, రోడ్లు వంటి మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఇప్పటివరకు అందోల్ నియోజవకవర్గంలో సుమారు రూ.600కోట్ల అభివృద్ధి పనులు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పీఆర్ ఎస్ ఈ జగదీష్, ఆర్డీవో పాండు, పీఆర్ డిప్యూటీ ఈఈ కురుమయ్య, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎం. జగన్మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభరెడ్డి, మాజీ స్కోర్ చైర్మెన్ సంగమేశ్వర్, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, డి.శంకర్, ఆర్. సురేష్, దుర్గేష్, హరికృష్ణాగౌడ్, సొసైటీ చైర్మన్ జీఆర్.నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో వ్యవసాయ పొలాలకు ఫార్మేషన్ రోడ్లు

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలో ఆయా గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టంలో పనుల జాతరను ప్రారంభించనున్నట్టు ఎంపీడీవో శశి ప్రభ తెలిపారు. మండల పరిధిలోని పోతుల బొగుడలో ఉపాధి హామీలో భాగంగా పశువుల షెడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో పశువులకు బర్రెల షెడ్లకు, మేకలకు, గొర్రెలకు, కోళ్ల ఫారాలకు షెడ్ల నిర్మాణాలను చేపట్టేందుకు నిధులను విడుదల చేస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా పంట పొలాల వద్దకు వెళ్లేందుకు రైతుల సౌలభ్యం కోసం ఫార్మేషన్ రోడ్డును నిర్మాణాలను చేపట్టేందుకు రైతులు ముందుకు వస్తే.. మంజూరు చేయిస్తామన్నారు. ఆమె వెంట ఎంపీఓ ఖాజా నసిరోద్దీన్ ఉన్నారు.

ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలపాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా దరఖాస్తు అందిస్తే పరిశీలిస్తామని ఎంపీడీవో శశిప్రభ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల అధ్యక్షుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఓటర్ జాబితా పట్ల ఎవరికి ఎలాంటి అనుమానం ఉండొద్దని.. నూతన ఓటరు జాబితాలను అందిస్తున్నామన్నారు. వాటిలో ఏమైనా పొరపాట్లు, అక్షర దోషాలు, ఇతర గ్రామాలకు చెందినవి అని తప్పుగా నమోదు అయితే తగిన డాక్యుమెంట్లతో దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా నసిరుద్దీన్ ఆయా పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉమ్మడి రేగొడ్ మండల మాజీ ఎంపీపీ పాత్ర విట్టల్, వట్పల్లి మాజీ సర్పంచ్ సంగారెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల కేంద్రమైన వట్‌పల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద మండల మాల మహానాడు అధ్యక్షుడు అనిల్ కుమార్ అధ్యక్షతన మాలాల సింహ గర్జన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో డిసెంబర్ 1న జరగనున్న మాల సింహ గర్జనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ మాల మాదిగలను విడదీసి మతోన్మాద పార్టీలతో చీకటి ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. వర్గీకరణ పేరుతో మాదిగలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు.మాలాల ఉగ్రరూపం సింహగర్జనతో కనబడుతుందన్నారు. రిజర్వేషన్ పెంపుకోసం ఉద్యమించాలి తప్పా.. స్వార్థ ప్రయోజనాల కొరకు మాదిగ సోదరులను బలి చేయవద్దని హితావు పలికారు. ఈ కార్యక్ర మంలో రాహుల్ గుండయ్య, గంగారాం, దాసయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజాపాలన పనుల జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని గుమ్మడిదల, కొత్తపల్లి గ్రామాల్లో ప్రజాపాలన పనుల జాతర ఉత్సవాలను మండల ఎంపీడీవో ఉమాదేవి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ముందుగా రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పనుల జాతరతో పాటు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో దయాకర్ రావు, ఏపిఎం శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్ తదితరులున్నారు

నాయీ బ్రాహ్మణుల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-హత్నూర

నాయీ బ్రాహ్మణుల సమావేశాన్ని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. నాయీ బ్రాహ్మణుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటే ఐక్య కార్యచరణ అవసరమని పలువరు సభ్యులు అన్నారు. ఈ సమావేశంలో నూతన నాయి బ్రాహ్మణుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ఎల్లేష్, మండల అధ్యక్షులుగా రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన వీరేశం, ఉపాధ్యక్షులుగా కోనంపేటకు చెందిన రాములు, ప్రధాన కార్యదర్శిగా కాసాల గ్రామానికి చెందిన లింగం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిక్షపతితోపాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను నాయి బ్రాహ్మణులకు వర్తించే విధంగా కృషి చేస్తానన్నారు.

ఓట్లు తొలగించే ముందు సమగ్ర సర్వే నిర్వహించాలి

నవతెలంగాణ-సదాశివపేట



పట్టణంలోని వివిధ వార్డులలో ఓటర్ల జాబితా నుండి ఓట్లు తొలగించే ముందు సమగ్ర సర్వే నిర్వహించి, పూర్తి సమాచారం సేకరించిన తర్వాత ఓటర్ల జాబితా నుండి ఓట్లను తొలగించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్యరావు అన్నారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ వీరేశంకి మంగళవారం వినతి పత్రం అందజేశారు.అనంతరం మాణిక్ రావు మాట్లాడుతూ.. కొందరు రాజకీయ లబ్ధి కోసం వార్డులో ఉన్న కొంతమంది ఓటర్లను తొలగించాలంటూ అధికారులకు కోరారన్నారు. అయితే వార్డులలో ఉన్న కొంతమంది ఓటర్లు వారి జీవనోపాధి కోసం ఇతర ఊర్లలో పని నిమిత్తం వెళ్లడం, ఇంకొంతమంది ఇండ్లు కూలిపోయి పక్క వీధులలో అద్దెకు ఉంటుండగా.. వారి ఓట్లను తొలగించడం బాధాకరమన్నారు. ఓటు ప్రతి ఒక్కరి హక్కు అని, ఒకరి ఓటు ను తొలగించడం అంటే వారి ప్రజాస్వామ్య హక్కును కాలరాసినట్టే న్నారు. అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను తెలుసుకొని ఓటర్ జాబితా నుండి నిజంగా వారు లేనట్లయితే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు శ్రీశైలం యాదవ్,అంజి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన చెత్త తగలబెట్టడంతో వాహన చోదకుల తీవ్ర ఇక్కట్లు

గ్రామ పరిధిలో సేకరించిన చెత్తను తగలబెట్టడంతో ఎగిసిపడ్డ మంటలు

రహదారి కనిపించక తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-పటాన్‌చెరు





సేకరించిన చెత్తను రహదారి పక్కనే తగలబెట్టడంతో మంటలు ఎగిసిపడి, పొగతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కర్ధనూర్ శివారులో గల ఇరు గ్రామాలకు చెందిన చెత్తను రహదారి పక్కనే వేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఆ చెత్తను గుర్తుతెలియని వ్యక్తులు తగులు పెట్టడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడి దట్టమైన పొగ వ్యాపించడంతో రహదారిపై వెళ్లే చోదకులతోపాటు అటుగా వెళ్లే కార్మికులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారి సైతం కనిపించక కోవటంతో వాహనాలు నడపలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

రోడ్ల నిర్మాణానికి రూ.20.86 కోట్లు మంజూరు

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం సమగ్ర అభివృద్దే లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా సీఆర్ఆర్ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో నూతన రహదారుల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. మండల పరిధిలోని నందిగామ నుంచి బానూర్ గ్రామం వరకు కోటి రూపాయలు అంచనా వేయడంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం నందిగామ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా రూ.50వేలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్‌రెడ్డి, గోపాల్,. శ్రీశైలం యాదవ్, ఎంపీడీవో యాదగిరి, పంచాయతీరాజ్ విభాగం డీఈ సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర చెల్లించాలి

సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో డీఆర్‌ఓకీ వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



పత్తికి క్వింటాలుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.7521 వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా డీఆర్ఓ పద్మజ రాణికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 3,70,000 ఎకరాల్లో పత్తి సాగు అవుతున్నదన్నారు. అత్యధిక మంది రైతులు పత్తిలో అధిక పెట్టుబడులు పెట్టి, ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. దిగుబడి పోయిందని అన్నారు. పత్తి రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇవ్వకుండా మధ్యదళారులు చేతికి అందినకాడికి దోచుకుంటున్నారని విమర్శించారు. క్వింటాల్‌కు రూ.6500 నుంచి 6800 చెల్లిస్తూ దళారులు బాగుపడుతున్నారన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కూడా రూ.7,521 పూర్తిగా రావటం లేదన్నారు. రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో రైతులను దోచుకుంటున్న మధ్యదళారులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజయ్య, శ్రీనివాస్, శేఖర్, నర్సిములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల భూములు లాక్కోవడం సరికాదు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండల పరిధిలోని పసల్వాది గ్రామపంచాయతీ పరిధిలో అనేక ఏండ్లనుంచి ఎస్సీలు సాగు చేసుకున్న సారవంతమైన భూములను బలవంతంగా రాష్ట్ర ప్రభుత్వం గుంజుకోవడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. సాయిలు అన్నారు. కొంతమంది నాయకులు ఎస్సీల నుంచి అక్రమంగా కొనుగోలు చేసిన భూములు తిరిగి వాళ్ళకు అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని పసల్వాది గ్రామంలో మంగళవారం ఇంటిం టికి తిరిగి విరివిగా విరాళాలు స్వీకరించారు. ఈ ఆయన మాట్లాడుతూ.. 1950 నుంచి సర్వే నెంబరు 559 గల 48 ఎకరాలను ఎస్సీలకు చెందిన ఒక వంద కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయన్నారు. అలాంటి భూములను ఈ మధ్యకాలంలో ప్రభుత్వము తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ భూముల జోలికి వస్తే ప్రభుత్వం పతనం తప్పదని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. సర్వేనెంబర్ 543 గల ఎస్సీల భూములు కొంతమంది నాయకులు అక్రమంగా ఎస్సీలను బెదిరించి 50 ఎకరాల భూమిని కొనుగోలు చేశారన్నారు. కొంతమంది నాయకులు ప్రజలను బెదిరించి బలవంతంగా భూములు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. భూములు తీసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని ఎస్సీలకు వెంటనే ఆ భూములను తిరిగి ఇవ్వాలన్నారు. లేకపోతే ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు రజిత, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంజీరా నదిలో దూకి తల్లికొడుకు గల్లంతు

గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

నవతెలంగాణ-జోగిపేట





(ఫైల్)

అందోల్ మండల పరిధిలోని చింతకుంట శివారులో గల చాముండేశ్వరి మంజీరా నదిలో బ్రిడ్జిపై నుంచి దూకి తల్లి కొడుకు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన వడ్ల శ్యాం(21) మద్యానికి బానిసై వాహనాల దొంగతనాలు చేస్తున్నాడు. ఈ దొంగతనానికి సంబంధించి ఓ ఘటనలో కౌడిపల్లి మండలం బుజరంపేట గ్రామంలో మంగళవారం పంచాయతీ ఉండగా.. శ్యాం తన తల్లి బాలమణి(41) కలిసి బైక్‌పై బయల్దేరాడు. అతని తండ్రి, చిన్నమ్మ బస్‌లో కౌడిపల్లికి బయల్దేరారు. అయితే చింతకుంట బ్రిడ్జ్‌పైకి రాగానే బైక్‌ను పక్కకు నిలిపి.. మొదటగా శ్యాం నీళ్లలోకి దూకాడు. ఆ తర్వాత వెంటనే అతని తల్లిసైతం దూకేసింది. వాళ్లిద్దరు నీళ్లలోకి దూకుతుండగా చేపలు పట్టేవారు గమనించి.. గ్రామస్తులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న జోగిపేట, చిలప్‌చెడ్ మండలాల పోలీసులు వేర్వేరుగా వచ్చి మృతి చెందిన స్థలం ఏ స్టేషన్ వైపు వస్తుందో నిర్ధారించుకోకుండానే వెళ్లిపోయినట్లుగా స్థానికులు తెలిపారు. ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది.

నూజివీడు సీడ్స్ ఆధ్య-1134తో అధిక దిగుబడులు

నవతెలంగాణ-తొగుట



పత్తిపంటలో నూజివీడు సీడ్స్ వారి ఆధ్య-1134తో అధిక దిగుబడులు సాధించొచ్చని ఆ కంపెనీ ఎస్ఎస్ఎం ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో రైతు నర్సింలు సాగు చేసిన ఆధ్య-1134 పంట పొలంలో మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంపెనీ డైరెక్టర్లు కేవీ చౌదరీ, కపిల్ మీనన్, సీఓఓ వెంకట్‌రావు, ఎస్ఎస్ఎం ప్రవీణ్‌రెడ్డి, ఆర్ఎం శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. గత 50 ఏండ్లుగా నూజీవీడు సీడ్స్ రైతులకు సేవలు అందిస్తున్నదన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులను రైతులకు తెలియజేస్తూ. అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలను తీసుకువస్తున్నదన్నారు. అందులో భాగంగా పత్తి పంటలో తీసుకువచ్చిన ఆధ్య-1134వంగడంతో మంచి దిగుబడి పొందవచ్చన్నారు. ఈ రకం పత్తి అన్ని రకాల చీడపీడలను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. తద్వారా రైతులకు క్రిమి సంహారక మందుల ఖర్చు తగ్గుతుందన్నారు. బెట్ట పరిస్థితులను, అధిక వర్షాలను తట్టుకుంటుందన్నారు. మొదటి, రెండో కోతలోనే 80శాతం వరకు పత్తిని తీసుకోవ డానికి వీలుంటుందన్నారు. ఇటువంటి మంచి లక్షణాలు ఉన్న పంటను సాగుచేసి.. రైతులు లబ్ది పొందాలని సూచించారు.



గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌ను సన్మానించిన విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-గుమ్మడిదల

మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి ప్రమాస్వీకరోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గుమ్మడిదల సహకార పరపతి సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఈనెల 29న దిక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. దీక్ష దీవస్ జిల్లా ఇంచార్జి దేవి ప్రసాద్ నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలోజహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, దేవీ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఖ్యాతిని దేశానికి చాటి చెప్పారన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అథోగతి పాలయ్యే ప్రమాదంలో ఉందన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగా దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేసీఆర్ ఉద్యమ చరిత్ర భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 29న సంగారెడ్డిలో దీక్షా దివస్‌కు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నా మని.. ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలన్నారు.

క్రమశిక్షణతో ఏదైనా సాధించగలం

నవతెలంగాణ-పటాన్‌చెరు



క్రమశిక్షణతో కూడిన దేశంలో మనం ఏ మైలురాయినైనా అధిగమించగలమని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు ఉద్బోధించారు. జాతీయ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్ రావు మాట్లాడుతూ.. ఎన్‌సీసీ నినాదమైన ఐక్యత, క్రమశిక్షణతో క్యాడెట్లు ప్రతి అంశంలో రాణించగలుగుతారన్నారు. ఈ క్రమశిక్షణ వారి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి బలం, ధైర్యం, ఓర్పును అందిస్తాయ న్నారు. మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు కృషి చేస్తున్నందున, తక్కువ తలసరి ఆదాయం సవాలు పరిష్కరించే దిశగా ఎన్‌సీసీ క్యాడెట్లు తాము సమకూర్చుకున్న జ్ఞానంతో కృషిచేయాలని, పౌరుల జీవన ప్రమాణాలను పెంపొందించాలని ప్రొఫెసర్‌రావు పిలుపునిచ్చారు. తొలుత, ఈ వేడుకలు ఎన్‌సీసీ జెండా వందనంతో పాటు క్యాడెట్ల ఖచ్చితత్వం, క్రమశిక్షణ, అంకితభావాన్ని ప్రదర్శించే కవాతుతో ప్రారంభమయ్యాయి. దీని తర్వాత పర్యావరణ ప్రాముఖ్య తను చాటిచెప్పేలా కొన్ని మొక్కలను నాటారు. ఈ ఉత్సవా లలో ఆధునిక సృజనాత్మకతతో గొప్ప సంప్రదాయాలను మిళితం చేసి ప్రేక్షకులను కట్టిపడేసే ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉన్నాయి.నేపాల్లో జరిగిన ఎన్ సీసీ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ (వైఎల్ పీ)లో పాల్గొన్న గీతం విద్యార్థిని, క్యాడెట్ అండర్ ఆఫీసర్ మహిత కొండూ రిని ప్రొఫెసర్ రావు సత్కరించి. ఒక కోటు, మొక్కను అందజేశారు. ఆమె, తన ప్రతిస్పందనలో నేపాల్‌కు తన ప్రయాణం, అక్కడ రోజువారీ నిర్వహించిన సాహసోపేతమైన కార్యక్రమాలను వివరించడంతో పాటు, ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్‌సీసీ క్యాడెట్ ప్రధాన లక్షణాలను జూనియర్ అండర్ ఆఫీసర్ అబ్దుల్ హదీ షరీఫ్ వివరించగా, క్యాడెట్ సంహిత వందన సమర్పణ చేశారు.ఈ వేడుకల్లో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, ఎన్ సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

సాయ గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-కల్హేర్



కల్లు గీత కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా, నష్టపరిహారం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నిజాంపేట గ్రామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సాయ గౌడ్ ఇటీవల ప్రమాదంలో మరణించాడు. రమేష్ గౌడ్ ఈ విషయం తెలుసుకొని మంగళవారం రోజున మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరావర్శించి మనోధైర్యాన్ని అందిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రమాదంలో మరణించిన కల్లు గీత వృత్తి చేసుకొని జీవనోపాధి పొందే సాయ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సాయగౌడ్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని.. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారన్నారు. ఎలాంటి భూమి లేదని.. కేవలం కల్లుగీత వృత్తి మీద ఆధారపడి కుటుంబాన్ని పోషించుకునేవారన్నారు. కాబట్టి ఆయన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. రైతు బీమా తరహాలోనే కల్లుగీత కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. సాయ గౌడ్ కుటుంబానికి బీసీ కార్పొరేషన్ నుంచి తక్షణ ఆర్థిక సాయంగా రూ.25 వేలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, నారాయణఖేడ్ డివిజన్ గౌరవాధ్యక్షులు నరసింహగౌడ్, అధ్యక్షులు భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



నవతెలంగాణ-కొండాపూర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గిర్మాపూర్ గురుకుల పాఠశాలలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పురుగుల అన్నం, ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని.. దాంతో విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ముందు నాణ్యమైన ఆహారం అందించాలని ధర్నా చేసినా.. పరిస్థితి ఏమాత్రం మారలేదన్నారు. ఇప్పటికైనా నాణ్యమైన భోజనం అందించాల న్నారు. నాసిరకం కూరగాయల కాంట్రాక్టర్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. భోజనం తయారు చేసే స్టీమ్ పాడై రోజులు గడుస్తున్నా ఎందుకు బాగు చేయడం లేదన్నారు. విద్యార్థులకు వండి పెట్టే ముందు హాస్టల్ సిబ్బంది భోజనాన్ని పరిశీలించాల న్నారు. సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. నాసిరకం భోజనం పెట్టడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని.. ప్రతీ గురుకుల పాఠశాల హాస్టళ్ళనును ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి ఎలాంటి అవకాతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అర్జున్, ప్రవీణ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కోహీర్



మండల పరిధిలోని దిగ్వల్ గ్రామ శివారులోగల గ్యాస్ కంపెనీ వెనకాల గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుని వయస్సు 35 నుంచి 40 ఏండ్లు ఉంటుందని.. ఎత్తు 5.7, నలుపు రంగు కలిగి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. నలుపు, తెలుపు తల వెంట్రుకలు, గడ్డం, చొక్కా లేదని, బ్రౌన్ కలర్ ప్యాంటు, ఎరుపు రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడన్నారు. వివరాలు తెలిసినవారు 8712656765 నెంబర్ ద్వారా సమాచారం అందజేయాలన్నారు.

మల్లెపల్లిలో ట్రెయినీ కలెక్టర్ల పర్యటన

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని మల్లెపల్లిలో ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఎంఓఎస్, ఐపీఓఎస్ ట్రెయినీ కలెక్టర్లలు మంగళవారం పర్యటించారు. రైతుల ఇంటికి వెళ్లి.. వ్యవసాయం చేసే విధానం గురించి, స్వయం సంఘాల ద్వారా తీసుకున్న రుణాన్ని ఏ విధంగా ఏ విధంగా వ్యాపారంలో ఉపయోగిస్తారని, తిరిగి ఎలా చెల్లిస్తారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం అంగన్వాడీ, మహిళ సంఘాలను పరిశీలించారు. ఉపాధి హామీ ద్వారా పనుల జాతరలో భాగంగా కాటిల్ షెడ్‌లో ప్రారంభం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అధికారులు సచిన్ చౌబే, మేనగా, దీక్షనిఖిల్, భరద్వాజ్, ఉప తహసీల్దార్ మర్రి ప్రదీప్, ఏపీవో వీరప్ప, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, సత్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

నవతెలంగాణ-చౌటకూర్



పుల్కల్ మండలంలోని కోడూర్ గ్రామం నుంచి కొండారెడ్డి పల్లితాండా వరకు బీటీరోడ్డు పనులకు కోడూర్ చౌరస్తాలో రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులకు సీఆర్ఆర్ ద్వారా రూ.469 లక్షల నిధులు మంజూరు చేశారు. మంత్రి మాట్లాడుతూ.. పల్లె రోడ్లను బాగు చేయడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి అన్నారు. కోడూర్ గ్రామం నుంచి కోడూరు తాండా, బొమ్మారెడ్డి గూడెం, కొండా రెడ్డిపల్లి చౌరస్తా వరకు రోడ్డు పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆందోల్ ఆర్డీఓ పాండు, పుల్కల్ తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐ దావూద్, ఏఈ శశికుమార్, ఎంపీడీవో ఆనంద్ మేరీ, పుల్కల్ మండల్ అధ్యక్షులు దుర్గరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్, లక్మారెడ్డి, అంజయ్య, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ప్రశాంత్‌గౌడ్

నవతెలంగాణ-కొండాపూర్



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో ప్రశాంత్ గౌడ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంనూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌రెడ్డిని ఒకటో వార్డు కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత పెద్దదొడ్డి చంద్రయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేతరి నరసింహులు,ఓర్వల సత్తి, బాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గల పశువులను, పందులను తరలించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలోని ప్రధాన రహదారులపై నిద్రిస్తూ, వాహనాలకు, పాధాచారులకు ఇబ్బందులకు గురిచేస్తున్న పశువుల, పందులను వెంటనే అక్కడినుంచి తరలించాని యజమానులకు ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జే. జెర్జీవన్ చివరి హెచ్చరిక జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల, పందుల యజమానులు శుక్రవారం లోపు వాటిని రోడ్లపై నుంచి తరలించాలని.. ఒకవేళ తరలించకపోతే శనివారం ఆ పశువులను గోశాలకు తరలిస్తామన్నారు. పందులను ఇతర ప్రాంతాలకు తరలిస్తామని హెచ్చరించారు. తరలించే సమయంలో ఎవరైనా అడ్డు వచ్చినా చర్యలు తీసుకుంటామని ముందస్తు సమాచారం ఇస్తున్నట్టు చెప్పారు.

మత్స్య పారిశ్రామిక సంఘ భవన ప్రారంభోత్సం కోసం నీలం మధుకు ఆహ్వానం

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో ఈనెల 28న చేపట్టనున్న ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘ భవన ప్రారం భో త్సవం, కార్తీకమాస వనభోజనోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్‌ను ఉట్ల మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానికులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్,బోగురు సత్యనారాయణ ,పూజారి బిక్షపతి ,పూజారి శ్రీనివాస్, బిక్షపతి, మల్లేష్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ గోడ పనులు ప్రారంభం



నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పనులను జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గొల్ల అంజయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ వినయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ యేసయ్య, తాజా మాజీ సర్పంచ్‌లు కేదార్నాథ్,సతీష్,ఎంపీటీసీ మహంకాళి, నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిఎంఆర్ జర్నలిస్ట్ కాలనీలో బస్సు షెల్టర్ నిర్మాణం

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలోని జీఎంఆర్ జర్నలిస్ట్ కాలనీలో బస్సు షెల్టర్ నిర్మాణ పనులు ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్ సారథ్యంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. త్వరలోనే కాలనీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు కానున్నట్లు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నా రు. ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ రమాకాంత్ సేవపూరిత కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నందుకు పలువురు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మునిపల్లి

గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరిందన్‌రావు సూచించారు. విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉపాధి హామీ చట్టం ఆధ్వర్యంలో 'మన ఊరిలో పనుల జాతర' అనే కార్యక్రమాన్ని మండలంలోని బుదేరా మరియు కంకోల్ గ్రామాల్లో మంగళవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంకోల్ గ్రామంలో ఫారం పౌండ్ పనిని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అండాలమ్మ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పూజ, ఏపీవో యాదగిరి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మునిపల్లిలో మన ఊరిలో పనుల జాతర

నవతెలంగాణ-మునిపల్లి



ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మంగళవారం మునిపల్లి మండలంలో మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి నుంచి పెద్దగోపులారం వరకు ఫార్మేషన్ రోడ్ పనులు,అలాగే మునిపల్లి కల్వట్ పనులకను ప్రారంభించారు. రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఈడీ ఎస్సీ కార్పొరేషన్ సబ్ రామస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ బాలయ్య, సెక్రటరీ రాజ కుమార్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ ఉప్పసర్పంచ్ ప్రభుదాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చొద్దు..

నవతెలంగాణ-జోగిపేట

వరి కోతలు పూర్తయ్యాక రైతులు కొయ్యలను తగలబెడుతున్నారని, వరి కొయ్యలను కాల్చడంతో వాయు కాలుష్యం, భూమిలోని రకరకాల పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి భూసారం తగ్గుతుందని అందోల్ డివిజన్ వ్యవసాయ అధికారి ప్రవీణ, మండల వ్యవసాయ అధికారి శ్రీహరిలు మంగళవారం అన్నారు. సేంద్రియ కార్బన్ శాతం కూడా తగ్గిపోతుందన్నారు. వరి కొయ్యలను నెలలో కలియ దున్నటం వలన సేంద్రియ కర్బన శాతం, పోషకాలు, సూక్ష్మ జీవుల లభ్యత పెరిగి, భూసారం కాపాడుకోవచ్చు అన్నారు. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్‌పాస్పెట్, 10 నుంచి 15 కిలోల యూరియా వరి కొయ్యల అవశేషాలపై చల్లాలని, నీటి తడి ద్వారా బాగా కుళ్ళి భూమిలో కలిసిపోతాయన్నారు. ఇలా చేయడం వలన పోషకాల లభ్యత, సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతాయని, రసాయనిక ఎరువుల వాడకం కూడా తగ్గించుకోవచ్చు అని సూచించారు. వ్యవసాయ అధికారులు చెప్పిన విషయాలను రైతులు కచ్చితంగా పాటించి భూమిలో సారాన్ని పెంచుకోవాలన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు























నవతెలంగాణ-సంగారెడ్డి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి అని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలను సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై.. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి స్మరించుకున్నారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75ఏండ్లు పూర్తైన సంద ర్భాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలిపారు. 'హమారా విధానం, సంవిధాన్-హమారా స్వాభిమాన్' అనే నినాదంతో కార్యక్ర మం సాగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించు కుంటూ, ఆయన ఆవిష్కరించిన విలువలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పద్మజా రాణి,అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రం అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పంబల దుర్గాప్రసాద్ అధ్యక్షతన 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ చేతుల మీదుగా భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ నిత్యం రాజ్యాంగాన్ని చదవాలని.. వాటిలో హక్కులను, అధికారాలను పొందాల్సిన బాధ్యత ప్రతి పౌరులు మీద ఉందన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి. రామారావు,పోటీ పరీక్షల కన్వీనర్ కె. కృష్ణ కుమార్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మెంబెర్ దుర్గాప్రసాద్, అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపూర్ జగన్, గౌరవ పెద్దలు కోటయ్య, నాగయ్య, అనంతరామ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో నాయవాది పరిషత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన బార్ కౌన్సిల్ మెంబర్ కిరణ్ పాల కుర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు రాంరెడ్డి, విట్టల్ రెడ్డి, అంబరీష్, మహేష్, సంగారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానీ చంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ సంగారెడ్డి పట్టణం నందు గల తెలంగాణ గిరిజన న్యాయ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరీక్షణ రావు , లెక్చరర్లు విద్యార్థులు, చీఫ్ డిఫెన్స్ లీగల్ కౌన్సెల్ దేవదాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటా నికి పూలు వేసి ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, మాజీ ఎమ్మెల్సీ దేవిప్రసాద్ నివాళ్లర్పించారు. వారితోపాటు నాయకులు జైపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠికను పఠనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతూ.. భారతదేశం లోని అనేక కులాల, మతాల, భాషల జాతులను ఒకే విలువతో కూడినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు.ఇంత గొప్ప రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తులు రోజుకో పేజీ చొప్పున తీసివేస్తూ, దళిత ఆదివాసి మైనార్టీ ప్రజలపై దాడులు, హత్యలు, లైంగికదాడులు చేస్తున్నాయన్నారు.కాబట్టి ప్రతీ ఒక్కరూ ముందుకొచ్చి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు బస్వరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, కెవిపిఎస్ నాయకులు శ్రీహరి, నితిన్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక ఎస్సీ ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహం, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ ప్రవేశికను సామూహికంగా పఠనం చేయించారు.

చౌటకూర్ : మండలంలోని లింగంపల్లి గ్రామంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుల ఆదేశాల మేరకు చౌటకూర్ మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షు లు భూమయ్య, పంచాయతీ సెక్రెటరీ సూలామతి, మాజీ వార్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, కేవీపీఎస్ నాయకులు మొగులయ్య, కృష్ణయ్య, పవన్ కుమార్ పాల్గొన్నారు.



సదాశివపేట : దేశంలోనే ప్రతీ పౌరునికి రాజ్యాంగ స్ఫూర్తి విలువలపై అవగాహన, సమానత్వం, సౌభ్రాతృత్వం, అట్లాగే బాధ్యతలు హక్కులపై అవగాహన కల్పించడానికే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుతామని అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళీకృష్ణ అన్నారు. నేటి యువతరానికి రాజ్యాంగ విలువలను, స్వేచ్ఛను, స్వతంత్రతను రాజ్యాంగంలో చెప్పిన ప్రజాస్వామ్య విలువలను గురించి అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

హత్నూర : మండలంలోని వడ్డేపల్లి, గుండ్ల మాచునూర్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆల్ ఇండియా సమత సైనికులు రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ రాజ్, హత్నూర మండలం తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు రాజులు మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, మానవత్వం అందిస్తూ భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారన్నారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం కూడా జరుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్. యాదగిరి. నాగరాజు మహేష్. ప్రవీణ్, సుదర్శన్. యాదగిరి. శంకర్. విక్రమ్. కుమార్. సత్యనారాయణ. శ్రీనివాస్. రవీందర్, రామకృష్ణ, శ్రీశైలం, మహేష్, లింగరాజు,సాయి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

జోగిపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ రజిత పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగం ఓ గొప్ప వరమని.. అందరు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పౌరశాస్త్ర ఉపన్యాసకులు శ్రీనివాస్, అధ్యాపకులు విట్టల్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, శ్రవణ్ కుమార్, అనిత, శశికళ, ప్రసన్న, రాజ్ కుమార్,రషీద్, నరసింహులు, గౌస్, బాలరాజ్ పాల్గొన్నారు.

జిన్నారం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం సంబంధిత అంశాలపై ప్రిన్సిపల్ కృష్ణకుమార్ పలువురు లెక్చరర్లు విద్యార్థులకు కూలంకషంగా వివరించారు.

ఝరాసంగం : మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి మండల అభివృద్ధి అధికారి సుధాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు గ్రామంలో ఆయిల్ ఫామ్ చెట్లను సాగు చేస్తున్న పొలాని సందర్శించి అంతర్ పంటగా మునగకాయ చెట్లను నాటారు. ఎల్గోయి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంగీత-గుండప్ప, పంచాయతీ కార్యదర్శి స్వప్న, గ్రామస్తులు అంజద్, నాగేష్, నర్సింలు, విట్టల్, శంకర్,న్యాంతుల్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం..

ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపనలు చేశారు. తుర్కపల్లి గ్రామంలో బీటీరోడ్డు, తుర్కపల్లి వయా పోతనపల్లి నుంచి పలుకు తాండా, కద్పుల్ వరకు మొత్తం రూ.2కోట్ల70లక్షలతో బీటీం రోడ్డు, గ్రామానికి రూ.5 లక్షలతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని గుణకులకుంటలో బీటీ రోడ్డును, గునుకులకుంట గ్రామం నుంచి శంకరంపేట్ మండల పరిధిలోని బద్దరం గ్రామం వరకు మొత్తం రూ.2కోట్ల 10లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. నిజాంపేట్ మండల పరిధిలోని పొద్పట్‌పల్లి గ్రామం నుంచి పూద్పట్‌పల్లి గ్రామం వరకు మొత్తం రూ.1కోట్ల 70లక్షలతో బీటీరోడ్డు, నిజాంపేట్ మండల కేంద్రంలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ పథకాన్ని ప్రతి ఒక్క పేదవాడికి అందే విధంగా చూస్తామన్నారు. అలాగే ప్రతీ గ్రామంలో రోడ్డు సౌకర్యం ప్రతి గ్రామానికి కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు.. రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అలాగే గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేయడానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి, రాకేష్ కుమార్ షేట్కర్ రాష్ట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తాహెర్ మండల అధ్యక్షులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ విషయంలో కాంప్రమైజ్ కావొద్దు

నవతెలంగాణ-ఝరాసంగం



ఫుడ్ విషయంలో విద్యార్థులు కాంప్రమైజ్ కాకుండా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక తహసీల్దార్ తిరుమలరావు అన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని పరిశీలించి ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజ నం వడ్డిస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలు సుకున్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండాసరుకుల రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. అక్కడి సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చదువుకుని లక్ష్యాలను చేరుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

హాస్టల్లో, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఏడిఏ బిక్షపతి అన్నారు. బూచినెల్లిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని ఎంపీడీవో మహేందర్ రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. వంటలో శుభ్రత, నాణ్యత పాటించాలని సూచించారు. వంట గదిలో ఉన్న పాత్రలు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పాటించాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు అనారోగ్యాలకు గురై ఆస్కారం ఉన్నదని.. కాబట్టి తగు చర్యలు చేపట్టాలని ఆయా ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ రుబీనా సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ అమలు చేస్తే కార్మికుల సత్తా చూపిస్తాం

నవతెలంగాణ-జహీరాబాద్



లేబర్ కోడ్‌లను అమలు చేస్తే బీజేపీ ప్రభుత్వానికి కార్మికుల సత్తా ఏమిటో చూపిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ హెచ్చరించారు. కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఆర్డీవో ఆఫీస్ ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు హరిస్తూ కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నదన్నారు.కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని చెబుతున్నదని.. వాటిని కార్మికుల శక్తి ఐక్యతతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. కార్మికుల సత్తా ఏంటో మోడీకి గుణపాఠం చెప్తామన్నారు. రైతాంగానికి వ్యతిరేకంగా 3 నల్ల చట్టాలను తెస్తే రైతుల పోరాటంతో రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు మళ్ళీ అమలు కోసం ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు.యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వామపక్షాల సహకారంతో ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి పేదల కడుపు నింపడానికి ప్రయత్నిస్తే ఈ బీజేపీ ప్రభుత్వం ఉపాధిని తగ్గించి పేదల పొట్ట కొడుతున్నదన్నారు. 200 రోజుల పని దినం కల్పించి రోజు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల, రంగాల ప్రధాన కార్యదర్శులు, నాయకులు రాజిరెడ్డి, గణేష్, వంశి, నరేష్, మోహన్, సంజీవ్, తదితరులున్నారు.

చట్టాల పట్ల అవగాహన ఉండాలి

నవతెలంగాణ-జహీరాబాద్



చట్టాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని న్యాయవాది సోమశేఖర్ పార్టీలు అన్నారు. లా దినోత్సవాన్ని పునస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక విద్యాభారతి ఉన్నత పాఠశాలలో లా సదస్సును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్, రుదయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్‌లు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు చట్టాల పట్ల, నిర్వహించి రాజ్యాంగ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ.. సరైన వయసు వచ్చేవరకు వాహనాలు నడపొద్దని, అలాకాకుండా నడిపి ప్రమాదానికి కారణమైతే కఠిన శిక్ష తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులేనన్నారు. బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు, విద్యార్థులకు, న్యాయాన్ని అందుకోలేని నిరుపేదలకు న్యాయాన్ని అందించాలనే సదుద్దేశంతో లీగల్ సర్వీసెస్ సంస్థలు ఏర్పడ్డాయని.. ఆ సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మోటారు వాహనాల చట్టం, జువైనల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, అధ్యాపకులుపాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఖలీల్‌పూర్‌తోపాటు పలు గ్రామాల్లో గొర్రెలకు మంగళవారం గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు పశువైద్యాధికారి గణేష్ మాట్లాడుతూ.. పశువులకు వ్యాధులు రాకుండా రైతులు గతు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందరూ తప్పకుండా ఈ టీకాలు వేయించాలన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-కంది



75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంది మండలం కాశీపూర్ గ్రామంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠికను పఠనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ భారతదేశంలోని అనేక కులాల, మతాల, భాషల జాతులను ఒకే విలువతో కూడిన గొప్ప రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించారన్నారు. భారత రాజ్యాంగాన్ని మొత్తం అవగాహన చేసుకోవాలంటే మొదటగా ఉన్న ప్రియాంబుల్ సరిపోతుందన్నారు. పాలకులు బహిరంగంగా రాజ్యాంగాన్ని మొక్కుతూ వెనుక నుంచి రాజ్యాంగాన్ని మార్చి వారి మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కుమార్ మాజీ ఉపసర్పంచ్ రమేష్ నాయకులు సుదర్శన్ శ్రీకాంత్, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ

3

మెదక్

బుధవారం | 27 నవంబర్ 2024 | www.navatelangana.com

రాజ్యాంగ విలువతలో మత సామరస్యం కాపాడుకోవాలి

సీపీఐఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. మల్లేశం.

నవతెలంగాణ-నర్సాపూర్



రాజ్యాంగం స్ఫూర్తిగా మత సామరస్యం పాటించాలని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. మల్లేశం అన్నారు. రాజ్యాంగం అమోదించుకుని నేటికీ 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ భారత దేశంలో అలాంటి పరిస్థితులు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలు కాపాడాల్సింది పోయి, ఉద్దేశ్య పూర్వకంగా మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రభుత్వ పాలనా చేస్తున్నారని మండిపడారు. భారత దేశం బిన్నత్వంలో ఏకత్వంగా ఉన్నపటికీ మతోన్మాద చర్యలు తీసుకుంటు దేశానికి నష్టం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వసతి గృహాలను సందర్శించని జిల్లా కలెక్టర్

రాష్ట్రంలోని హాస్టల్లలో ఏదో ఒకచోట ఫుడ్ పాయిజన్లు

వసతి గృహాలకు రాని స్వెటర్లు,దుప్పట్లు

ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్

నవతెలంగాణ-తూప్రాన్



మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ మంగళవారం ఆరోపించారు. కేజీబీవీ, రెసిడెన్షియల్ గురు కులాలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో భారీగా సమస్యలు నెలకొన్నాయని జిల్లా అధికారులు మాత్రం తమ కుర్చీలకే అంకితం అవుతున్నారన్నారు. తూప్రాన్ మండలంలోని రావెల్లి గర్ల్స్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో విద్యార్థి సంఘ నాయకులను రెసిడెన్షియల్, కేజీబీవీ హాస్టల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాలలో ఇప్పటివరకు విద్యార్థులకు చలికాలం దుప్పట్లు, స్వెటర్లు రాకపోవడం వల్ల విద్యార్థిని, విద్యార్థులు ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ వసతిగృహాలను పర్యవేక్షణ చేయడం లేదని, ముఖ్యంగా రెసిడెన్షియల్ కేజీబీవీ హాస్టల్‌లను పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యమైన భోజనం అందడం లేదని ఉదయం పూట ఇచ్చే అల్పాహారంలో పురుగులు వస్తున్నాయన్నారు. విద్యార్థి సంఘ నాయకులకు సమస్యలు తెలుస్తాయని గేట్ బయటే నిలబెడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో అక్కడక్కడ కలుషిత ఆహారం తిని ఫుడ్ పాయిజన్లు అవుతున్నాయన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గిరిజన గర్ల్స్ హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని శైలజ అనే అమ్మాయి చనిపోవడం జరిగిందన్నారు. ఆ అమ్మాయి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా మెదక్ జిల్లా అధికారులు జిల్లాలోని పలు రకాల వసతి గృహాలను పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్తిక్, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు అంజి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికారాన్ని అందించాలి

నవతెలంగాణ-టేక్మాల్



చదువుకోవడానికి తల్లి దండ్రులను వదిలేసి సుదూర ప్రాంతాలకు వచ్చి విద్యను అభ్యసించడం కోసం వచ్చిన పిల్లలకు పౌష్టికారాన్ని అందించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాల్సిన అవసరం మన పైన ఉందని డీపీఓ యాదయ్య అన్నారు. మంగళవారం టేక్మాల్‌లోని, కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుళ్ళిన కూరగాయలు ముదిరిన బెండకాయలు నిలువ ఉన్న నీళ్ళు... పాఠశాల పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన ప్రత్యేక అధికారి బాలమనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి ఆహారాన్ని మీ పిల్లలకు అందిస్తారా అని ప్రశ్నించారు. కస్తూర్బా ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కస్తూర్బా హాస్టల్‌లో సమస్యలతో పాటు, అస్తవ్యస్తమైన విద్యాబోధన, పర్యవేక్షకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానంటూ మండల ప్రత్యేక అధికారి యాదయ్య తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో తహశీల్దార్, ఎంపీడీవో విటల్, ఎంఈఓ పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డెన్లు బాబు, బాలమని లలిత బాబు లక్ష్మీ తదితరులు ఉన్నారు

రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వం

సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గౌరీ

నవతెలంగాణ-వెల్దుర్తి



కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయ భవనములో సీపీఐఎం మండల కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం దేశ స్వతంత్రాన్ని స్వాలంబనను తాకట్టు పెడుతుందని ఆయన మండిపడ్డారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను సవరించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్తు సవరణ బిల్లు రద్దు చేయాలన్నారు. నాణ్యమైన సార్వత్రిక ఆరోగ్యం విద్యను అందించాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు నరేందర్, హమాలి కార్మికులు లక్ష్మణ్, బాబు, వెంకటేష్, బిక్షపతి, కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రాజ్యాంగం పాఠాలు బోధించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ మెదక్ : విద్యార్థులకు రాజ్యాంగంపై పాఠాలు బోధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిపిఆర్ఓ రఘురామరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

పకడ్బందీగా డాటా ఎంట్రీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


నవతెలంగాణ-మెదక్ టౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే డేటా ఎంట్రీని పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వే డాటా ఎంట్రీని జిల్లా కలెక్టర్ పరిశీలించి, ఆపరేటర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలాంటి తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఎంట్రీ చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. .....

ఆకస్మికంగా ప్రత్యేక అధికారి తనిఖీలు


నవతెలంగాణ- చిన్న శంకరంపేట



మండల కేంద్రంలో హాస్టళ్లను మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య తనిఖీ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహం, కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనికి చేశారు. ఆయనతోపాటు ఎంపీడీవో దామోదర్ ఉన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో భద్రాచలం నుంచి హైదరాబాదు వరకు 1500 వందల కిలోమీటర్లు చేపడుతున్న పాదయాత్రలో మంగళవారం నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన మాల మహానాడు నాయకులు మెదక్ జిల్లా యువజన అధ్యక్షులు దాడిగా నరేష్‌తో పాటు నాయకులు తూప్రాన్ నుంచి మేడ్చల్ వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, ఆనంద్ కుమార్, యాదగిరి, మైపాల్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

4 లేబర్ కోడ్‌లను రద్దు చేసి, 44 రకాల చట్టాలను కొనసాగించాలి

- మెదక్ కలెక్టరేట్, నర్సాపూర్ ఆర్‌డీఓ కార్యాలయాల ఎదుట కార్మికుల ధర్నా
- వామపక్షాలు, ఆల్ ట్రేడ్ యూనియన్స్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి







నవతెలంగాణ-మెదక్ టౌన్ / నర్సాపూర్

కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ , ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు మెదక్ కలెక్టరేట్, నర్సాపూర్ ఆర్‌డీఓ కార్యాలయాల ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్‌లో కూడిన వినతిపత్రాన్ని మెదక్‌లో కలెక్టర్‌కు, నర్సాపూర్‌లో ఆర్‌డీఓకు అందజేశారు. మెదక్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి కే నర్సమ్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజులు, నర్సాపూర్ ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, 44 రకాల లేబర్ చట్టాలను వెంటనే అమల్లోకి తీసుకురావాని డిమాండ్ చేశారు. 2019 సంవత్సరంలో రైతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2019 నవంబర్‌లో ప్రారంభమైన రైతుల ఢిల్లీ పోరాటం 2020 నవంబర్ వరకు కొనసాగిందన్నారు. అప్పటి నుంచి వరుసగా ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదిన నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు రూ.600 ల వేతనం నిర్ణయిస్తూ 200 దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలన్నారు. రైతులకు పూర్తిగా పంట రుణాలు మాఫీ చేయాలని కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ రూ.10 వేలు అందరికీ ఇవ్వాలన్నారు. కౌలు రైతులను గుర్తించి అన్ని పథకాలు వర్తింపజేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ చట్టం 2013 అమలు చేసి, అటవీ హక్కుల చట్టం 2006ను స్పష్టంగా అమలు చేసి, భూమి హక్కులను, రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలన్నారు. దక్షిణ రైల్వే, ఆరోగ్యం, విద్య, విద్యుత్తును ప్రైవేటీ కరణ చేయవద్దన్నారు. గృహాలకు ఇచ్చే ఉచిత విద్యుత్ 300 యూనిట్లు వరకు ఇవ్వాలని, స్మార్ట్ మీటర్లను పెట్టవద్దన్నారు. రిజర్వేషన్ చేయడానికి తీసుకున్న డిజిటల్ వ్యవసాయ మిషను జాతీయ సహకార విధానంలో భాగంగా ఐసిఐఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ పరిశోధన ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. రైతు భరోసా వానకాలం యాసంగి పంటలకు వెంటనే ఇవ్వాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంటల బోనస్ వెంటేనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మెదక్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వామపక్షాల, ట్రేడ్ యూనియన్ నాయకులు నాగమణి దాసులు పాలొన్నారు. నర్సాపూర్ ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నందం, సంతోష, సీఐటీయూ నాయకులు పుష్ప, రాములు, శంకరయ్య, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు











నవతెలంగాణ-టేక్మాల్

భారత రాజ్యాంగం గొప్పదని, రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు ఇంకా గొప్పవాడని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుసంగి గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కుసంగి గ్రామంలో మామిడి తోటల పెంపకం పనులను ఆయన ప్రారంభించారు పండ్ల తోటల పెంపకం చేసుకొని పెట్టుబడి లేని దిగుబడి పొందాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో "రాజ్యాంగ పీఠిక" ను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విట్టల్, ఏపిఓ పౌల్, టి ఏ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ మొగుల్ రెడ్డి,ఎఫ్ ఏ అంజయ్య, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మెదక్

రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించి రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్ మహేందర్, ఏ.ఓ శ్రీమతి మణి, సాయుధ దళ డిఎస్పీ రంగ నాయక్, సీఐలు సందీప్ రెడ్డి, మధు సూదన్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే హుస్సేన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని, రాజ్యాంగం కల్పించిన సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాలన్నింటిని విద్యార్థులు అవగాహన చేసుకుని సమాజాన్ని చైతన్య పరచడంలో ముందుండాలని ఆకాంక్షించారు. రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే రాజా గౌడ్ మాట్లాడుతూ భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగ తీర్చిదిద్దడంలో విద్యార్థులు, అధ్యాపకుల పాత్ర అమూల్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గణపతి, డాక్టర్ మల్లేశం, సురేందర్, వెంకటేశ్వర, శరత్ రెడ్డి, దేవదాస్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి దాదాపు 77 సంవత్సరాలు అవుతున్న తరుణంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు మండలాధ్యక్షుడు బండారి చంద్రయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు చంద్రయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే భారత దేశంలో పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు భత్తుల రాజయ్య , గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్, పెద్ద పైడి దత్తారెడ్డి, భీమ్రావుపల్లి శ్రీశైలం. తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైన ఉందని మండల అభివృద్ధి అధికారి విట్టల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడీవో విట్టల్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు అని, భారతదేశానికి ఈరోజు పునాది పడిన రోజుగా పరిగణించవచ్చన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో దేశ ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నారని జిల్లా మైనారిటీ రైట్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యం ఏ సలీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింత రవి, సీనియర్ అసిస్టెంట్ మాధవ చారి, కార్యదర్శి రాకేష్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చిన్నశంకరంపేట.

రాజ్యాంగ పరిరక్షణకు అందరూ పాటుపడాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ అన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆమోదం పొంది నేటికి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం, రాజ్యాంగ పరిరక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులచే రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేయించి, ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని పేర్కొన్నారు.. రాజ్యాంగ రక్షణ కొరకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాదరావు, వేణుమాధవ్, విక్రమ్, సరళ, ప్రణీతలు పాల్గొన్నారు.

సాత్విక పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రామాయంపేట





రామాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బసనపల్లి మల్లేశం కుమార్తె సాత్విక పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం రామాయంపేట తహశీల్దార్ రజిని ప్రారంభించారు. ప్రజల నివాసాల వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 200 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి హైదరాబాదు లోని మల్లారెడ్డి హాస్పిటల్‌లో ఎలాంటి రుసుము లేకుండా ఆపరేషన్‌లు, ఇతర వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధి మహమూద్ తెలిపారు. దంత వైద్యులు డాక్టర్ సతీష్ ప్రత్యేక సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ వైద్య శిబిరానికి సహకరించిన మల్లారెడ్డి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భవాని, డాక్టర్ మృదుల, వైద్య బృందం అరుణ, ప్రశాంతి, ప్రియా, నాగప్ప, స్థానిక నాయకులు దేవుని రాజు, పోచమ్మ ఐలయ్య, ఎర్రగొల్ల చిన్న రాములు, భూమ మల్లేశం, దాకి సిద్ధ రాములు, పుట్టి సిద్ధ రాములు, పోచమ్మల పోచయ్య, పల్లె రాజు, ఎర్రగొల్ల మహేష్, పోచమ్మల మహేష్, దేవుని పవన్ కుమార్, పోచముల ప్రశాంత్, చల్మెడ శ్రీకాంత్‌లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



మెదక్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నాగులమ్మ ఆలయం వరకు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిధిలోని జక్కన్నపేట్ ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మెదక్ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ముందంజలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధిలో సేవా కార్యక్రమాల్లో ముందంజలు ఉంచుతానని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని గుర్తు చేశారు.ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.నేను తక్కువగా మాట్లాడుతానని చేతల్లో పనులు చేసి చూపి స్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు పరుశురాం గౌడ్, బాలకిషన్ రావు, ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, ఏపీవో లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అక్బర్, శ్రీకాంత్, సిరిమల్లె శ్రీనివాస్, మొండి పద్మారావు, రాము, పోశెట్టి, సిద్దు గౌడ్, ఆసిఫ్, సాయి తేజ, భూమేష్ ప్రవీణ్,శ్రీధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలి

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి

నవతెలంగాణ-రామాయంపేట



ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బతకాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేసే రాజనీతి శాస్త్రం ఉపాధ్యాయులు ఎర్రం శ్రీశైలం ను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒకరికి స్వేచ్ఛ హక్కు లభించిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలా గౌడ్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించాలి

నవతెలంగాణ-టేక్మాల్



ప్రభుత్వం పాఠశాలలకు అవసరాన్ని బట్టి తమను వీధుల్లోకి తీసుకొని, గాలికి వదిలేస్తుందని సమగ్ర శిక్షణ ఉద్యోగుల మండల కన్వీనర్ శివరాజ్ ఆరోపించారు. మంగళవారం భోజన విరామ సమయంలో మండల విద్యాధి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ శ్రీకాంత్, డాటా ఎంట్రీ ఆపరేటర్ స్వామి, సిఆర్పి శివరాజ్, ధర్మ కేజీబీవీ ఎస్ఓ బాలమణి, సిఆర్‌టిలు నాన్ టీచింగ్ సిబ్బంది పిటిఐలు, మెసెంజర్, తదితర సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు బస్టాండ్‌కు మోక్షం

ఎన్నో ఏండ్ల కళ సాకారం కాబోతుంది

నవతెలంగాణ-నిజాంపేట



ఎట్టకేలకు మండల కేంద్రంలో బస్టాండ్ కోసం కాంపౌండ్ వాల్ పనులు మంగళవారం ఆర్టీసీ మెదక్ డిపో అధికారులు ప్రారంభించారు. దాదాపు 35 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన చిన్న పైడి శ్రీనివాస్ రెడ్డి 20 గుంటల భూమిని ఆర్టీసీ అధికారులకు రిజిస్ట్రేషన్ చేసి దానం చేసి ఇవ్వడం జరిగింది. అట్టి స్థలంలో నూతన బస్టాండ్ మంజూరు కావడంతో ఆర్టీసీ అధికారులు కాంపౌండ్ వాల్ పనులను ప్రారంభించారు. కాంపౌండ్ వాల్ కోసం నిధులను రూ.15 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూసిన బస్టాండ్ కల సాకారం కాబోతున్న తరుణంలో పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికలలో బస్టాండ్ కట్టిస్తానని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యేకు మండల ప్రజలు రుణపడి ఉంటామని పలువురు పేర్కొన్నారు. బస్టాండ్ మంజూరు చేయించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎం సురేఖ, ఆర్టీసీ సీఐ వీరబాబు, ఆర్టీసీ ఏఈ అమర్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో అభివృద్ధి బాటలు వేశాం వేశాం

కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



గత పది ఏళ్లలో జరగని అభివృద్ధిని తాము చేసి చూపుతున్నామని మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణంలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మరిన్ని నిధులు మంజూరు చేసుకుని అవసరమైన చోట నిర్మాణాలు చేపడతా మన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాలకు నూతనంగా ఏర్పాటైన పంచాయతీలకు పక్కా భవనాలు మంజూరయ్యాయి. వాటి నిర్మాణం కోసం నిధులు కూడా ఉన్నాయ న్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని జీపిలలో పక్కా భవన నిర్మాణం కోసం నిధులు మంజూ రు చేసుకొని అవసరమైన చోట నిర్మాణా లు చేపడతామన్నారు. ఈ డబ్ల్యు ఐడిసి రవీందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
బుధవారం | 27 నవంబర్ 2024 | www.navatelangana.com

అంతర్జాతీయ కరాటే పోటీలకు జిల్లా విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-చేర్యాల
జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు కేరళ రాష్ట్రం త్రిశూర్ జిల్లాలోని స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించే అంతర్జాతీయ షోటో కాన్ కరాటే పోటీలలో సిద్దిపేట జిల్లా నుంచి పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కరాటే అధ్యక్షులు, చీఫ్ ఇన్స్ట్రక్టర్ సెన్సాయి ఎమ్మెస్ పాషా బ్లాక్ బెల్ట్ ఆరవ డాన్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పోటీలకు జపాన్‌కు చెందిన ప్రపంచ గ్రాండ్ మాస్టర్ మాసావో కగావా బ్లాక్ బెల్ట్ 9వ. డాన్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. పోటీలలో 12 దేశాల నుంచి సుమారు 2వేల మంది కరాటే క్రీడాకారులు, వివిధ దేశాల ముఖ్య శిక్షకులు పాల్గొనబోతున్నారని తెలిపారు. సిద్దిపేట నుంచి సొప్పరి ఎల్లా దాసు, చేర్యాల మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సదా బోయిన మహేష్, సిద్దిపేటకు చెందిన జె.లోకేష్, ఆస్మా తరానుమ్, హరిబా హుస్సైన్, అబ్దుల్ ఆహాద్ అలీ బేగ్, చొప్పరి రిషిత్, చేర్యాల పట్టణానికి చెందిన సిహెచ్. అభినవ్, సిహెచ్. రాజ్ కుమార్ ఎంపిక కావడం జరిగిందని బుధవారం ఈ పోటీలకు వెళ్తున్నారని తెలిపారు.

పురపాలక సంఘ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపట
పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ సిబ్బందితో భారత రాజ్యాంగ ప్రియాంబుల్ చదివించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని, పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛా, సమానత్వం, హక్కులు, సామాజిక, ఆర్థిక బేధాలు, వివక్ష లేకుండా ప్రజలను కలిసి ఉంచడంలో రాజ్యాంగానిది ఎంతో కీలక పాత్ర అని అన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, 2015 ఏడాది నుంచి ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బోరు బావుల పైన ఆధారం

- రోజుకు 60 లక్షల యూనిట్ల విద్యుత్తు వినియోగం



నవతెలంగాణ-గజ్వేల్
రబీ సాగు బోరు బావులపై ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారు. దీనికి అనుగుణంగా విద్యుత్తు సరఫరా ఉంటేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుంది. సిద్దిపేట జిల్లాలో రోజుకు 60 లక్షల యూనిట్లను వినియోగం చేస్తున్నారు. నెలకు ఉచిత విద్యుత్ భారం రూ.80 కోట్ల అవుతుంది. జిల్లాలో వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు 1,60 లక్షల వరకు ఉన్నాయి. జిల్లాలో బోర్లు 1,70 లక్షల వరకు ఉన్నాయి. వరి సాగు 3,48 లక్షల ఎకరాలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనకు వచ్చారు. రబీ సీజన్లో అన్ని పంటలు కలిసి 3,82 లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారు. రైతులు వరి సాగు చేయాలని ప్రయత్నాలు ప్రారంభించారు. చాలా చోట్ల కొత్త బోర్లను వేయించుకుంటున్నారు. పాత బోర్లల్లో నీరు ఉండేలాచూసుకుంటున్నారు. రబీ సీజన్ లో వరి నాట్లు దున్నకాలు జోరు అందుకున్నాయి. ప్రభుత్వం ఉచిత విద్యుత్తు సాగుకు అందిస్తున్న నేపథ్యంలో కొంత ఊరట కలిగిందని చెప్పాలి. గతంలో రబీ సీజన్లో లక్ష ఎకరాలు అంటేనే చాలా ఎక్కువ రోజులు ఇప్పుడు అన్ని పంటలు మూడు లక్షల ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారు. వర్షాకాలంలో సన్న రకం ధాన్యానికి డిమాండ్ ఏర్పడుతున్న నేపథ్యంలో రబ్బీ సీజన్లో సైతం సన్నారకం పండించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. దీని ద్వారా రైతులకు కొంత లాభం ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా బోనస్ ఇస్తున్నందున రైతులు సన్నారకం వైపు మొగ్గు చూపుతున్నారు. చీడపీడలతోపాటు చలికి కూడా సన్న రకం తట్టుకుంటుందని రైతులు అంటున్నారు. కొత్త రకం విత్తనాలను రైతులు ఎంచుకుంటూ వరి సాగుపై దృష్టి పెట్టారు.

విద్యుత్తు అవసరం



రబీ సాగులో విద్యుత్ అవసరం ఉంది. నేను రెండు ఎకరాలలో వరి సాగు చేస్తున్న రెండు బోరులు ఉన్నాయి. విద్యుత్తు రబీసీజన్లో ఎంతో అవసరం ఉంటుంది. ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుంది. వేసవికాలం వచ్చేనాటికి బోరులో నీరు లేకపోవడం వల్ల కొత్త బోరులను వేస్తున్నాం.

రైతు శ్రీనివాసు, దాతర్ పల్లి, గజ్వేల్ మండలం

సన్న రకం బాగుంటుంది



సన్న రకం వరి సాగు బాగుంటుంది. ప్రభుత్వం బోనస్ చెల్లిస్తుంది. గజ్వేల్ పట్టణంలో సన్నారకం వరి సాగు ఎక్కువగా చేస్తున్నాం. గిట్టుబాటు ధర కూడా వస్తుంది. నేను ఎకరనరలో సాగు చేస్తున్న గత ఏడాది బాగానే పండింది. సన్న రకం వరి ధాన్యం సరిగా కూడా తట్టుకుంటుంది.

రైతు బాలయ్య, దాతర్ పల్లి, గజ్వేల్ మండలం

గ్రామాల అభివృద్ధియే లక్ష్యం

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి
గ్రామాల అభివృద్ధి లక్ష్యం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం దుబ్బాక నియోజకవర్గం అక్బరుపేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూంలలో సీసీ రోడ్ల నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రారంభానికి ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామ అభివృద్ధి కోసం పని చస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది అని తెలిపారు. భూంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాని-బాలాగౌడ్ మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్‌తో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జిడిపల్లి రవి, దుబ్బాక పిఏసీఎస్ చైర్మెన్ శేర్ల కైలాష్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలి



నవతెలంగాణ-నంగునూరు
నూతన ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో బి.లక్ష్మప్ప సూచించారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల వార్డుల వారీగా సప్లిమెంటరీ ఓటర్ల జాబితాను మంగళవారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు. ఓటరు లిస్టు డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఆవిష్కరించారు. గ్రామాల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో అతికించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టరును ఢీకొన్న..మరో ఇసుక ట్రాక్టర్

- రైతుకు గాయాలు



నవతెలంగాణ-బెజ్జంకి
అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ అతివేగంగా దూసుకొచ్చి పత్తి దిగుబడిని మిల్లుకు తరలిస్తున్న మరో రైతు ట్రాక్టరును ఢీకొట్టిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. ఘటనలో గూడెం గ్రామానికి చెందిన రైతు రాజయ్యకు గాయాలయ్యాయి. ఇసుక రవాణ ట్రాక్టర్ల డ్రైవర్లు అతివేగంగా నడుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు.


మద్ధతు ధర, బోనస్ రైతులు వినియోగించుకోవాలి

- డీఆర్ఓ జయదేవ్ ఆర్యా సూచన




నవతెలంగాణ-బెజ్జంకి
సన్న రకం వరిధాన్యానికి ప్రభుత్వం కల్పించిన మద్ధతు ధర రూ.2300, బోనస్ రూ.500 రైతులు వినియోగించుకోవాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ యందు ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా సందర్శించి పరిశీలించారు. ఏఓ సంతోష్, ఏపీఎం నర్సయ్య, ఏఈఓ రేణుకా శ్రీ, నిర్వాహకులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి



నవతెలంగాణ-నంగునూరు
విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపు నిస్తాయని గ్రామ ప్రత్యేక అధికారి, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం నంగునూరు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రజా పాలన -ప్రజా విజయోత్సవ గ్రామ సభ నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ప్రతిజ్ఞ చేశారు. మొక్కలు నాటారు. పనుల్లో ప్రతిభ ఆధారంగా సన్మానించారు. పంచాయతి కార్యదర్శి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు హాజరైనారు.


అంక్షాపూర్ సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి



నవతెలంగాణ-నంగునూరు
ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామంలో జిల్లా పంచాయతీ, మండల ప్రత్యేకాధికారి దేవకీదేవి సందర్శించారు. ఉపాధి హామీ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.లక్ష్మప్ప,ఎంపీఓ సత్యనారాయణ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి మూల స్తంభం'రాజ్యాంగం'

- సెయింట్ జోసఫ్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-బెజ్జంకి
సమాజానికి మూల స్తంభం భారత రాజ్యాంగమని సెయింట్ జోసఫ్స్ పాఠశాల సిస్టర్ షాలిని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో సెయింట్ జోసఫ్స్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి బోధన సిబ్బంది, విద్యార్థులు పూలమాలు వేసి స్మరించుకున్నారు.

లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-నంగునూరు
నంగునూరు మండలం పాలమాకుల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో మంగళవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. మొదటగా ప్రిన్సిపాల్ కె.వర్గీస్, డైరెక్టర్ పట్నోజు సత్యంలతో కలిసి సైన్స్ ఫెయిర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యంను వెలికి తీయడం కోసం ఈ సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు. ఈకార్యక్రమంలో టోజిన్, ఆన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీతో గ్రామీణులకు ఉపాధి

- గజ్వేల్ మండలం అక్కారంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం.
- జిల్లా ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి ఉపాధి కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించింది అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో రైతు రామా గౌడ్‌కు చెందిన వ్యవసాయ పొలం వద్ద ఆయన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుటుంబానికి కనీసం వంద రోజుల ఉపాధి నీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ పథకంలో నీటి నిల్వలు కుంటలు మొక్కలు నాటడం వంటి పనులు నడుస్తాయన్నారు. రోడ్ల నిర్మాణాలు పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఇతర పనులు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఉపాధి హామీ కూలికి కనీస వేతనం రూ.211 కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో చేయుతనందిస్తుందన్నారు. జిల్లా హార్టికల్చర్ అధికారిని, గజ్వేల్ ఎంపీడీవో శ్రవణ్, మాజీ సర్పంచ్ బాలచంద్రం, ఏఎంసీ డైరెక్టర్ అక్కారం యాదగిరి, పంచాయతీ సెక్రటరీ నాగరాజు, ఉపాధి హామీ కూలీలు,తదితరులు. పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన బల్నే కలవ్వ, కళ్లెం కనకలక్ష్మి, సూరంపల్లి ఉమా, కొల్లూరి విక్రమ్, లకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధితులకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్
సిద్దిపేట పట్టణం లోని అంబేత్కర్ చౌరస్తా పాత బస్టాండ్ వద్ద జాయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, హెచ్ఎమ్మెస్ జిల్లా అధ్యక్షులు ఇదారి మల్లేశం, పీఆర్‌టీయూ జిల్లా నాయకులు శోభన్ రైతు సంగం రాష్ట్ర కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఎడల వనేశ్, వ్యకాసం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్,ఈరి భూమయ్య, మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుంది. సామాన్యులకు ఆర్థిక భారాలు, పెట్టుబడుదా రులకు కార్పొరేట్లకు బడా వ్యాపారస్తులకు లాభాలు కట్టపెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి సమ్మే హక్కులను కాలరాస్తూ, 12 గంటల పని విధానం అమలులోకి చేస్తుంది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి శ్రమ దోపిడీకి హద్దె లేకుండా చేసింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వ వినాశకర చర్యలను కార్మిక వర్గం, రైతంగం, వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా ధీటుగా ఎదుర్కోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అందే అశోక్, రైతు సంగం జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, వ్యాకస జిల్లా నాయకులు తాడూరి రవీందర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సంపత్, రైతు సంగం నాయకులు పాల్గొన్నారు.

చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు



నవతెలంగాణ- సిద్దిపేటకలెక్టరేట్
జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. (డిఎం హెచ్ ఓ) డాక్టర్ పాల్వాన్ కుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత వలన, వృద్ధులు , చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని తెలిపారు. ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ నేపద్యంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. చలికాలంలో వచ్చే వ్యాధుల దగ్గు, ముక్కు కారడం, శ్వాస సంబంధిత సమస్యలు, గొంతునొప్పి, , తుమ్ములు , చర్మం పొడి బారి పోవడం, చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి నిమోనియా బారిన పడే అవకాశం ఉంది. వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, ప్లోటో జోవన్ల వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడతాయి అన్నారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:చిన్నపిల్లలకు స్వెటర్లు, చెవులకు టోపీ, కాళ్లకు సాక్సులు, చేతికి గ్లౌసులు వేయాలి. ముఖ్యంగా ఆస్తమా వ్యాధి ఉన్న వారు, బాగా చలిలో ప్రయాణం చేయకూడదు, అనంతరం ఆయన వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల్లో ,పాఠశాలల విద్యార్థులకు, క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ అందరికీ చలికాలం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల పైన తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించాలని, వైద్యులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, సమయపాలన పాటించాలని , పాటించని వారిపైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు.

దోమలను అరికట్టి ఆరోగ్య సమాజానికి పునాది వేద్దాము

- గజ్వేల్ డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్, బి.శ్రీనివాస్ కుమార్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్
దోమలను అరికట్టి ఆరోగ్య సమాజానికి పునాది వేద్దామని గజ్వేల్ డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ కుమార్ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండల దిలాల్ పూర్ రాత్రి ఇంటింటికి తిరిగి ప్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వేలో భాగంగా ఫైలేరియా బ్లడ్ శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా రోగకారక క్రిములను వ్యాప్తి చెందుతున్నాయని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నమన్నారు. దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంట్లోకి దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమతెరలు వాడాలని గుడ్ నైట్, ఒడ మాస్, దోమతెరలు, మస్కిటో లాంటి వాడాలన్నారు. దోమల వల్ల అనేక రకమైన వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. ఫైలేరియా, మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, లాంటివి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. గ్రామంలో సుమారు 300 మందికి బ్లడ్స్ శాంపిల్స్ సేకరించి, ప్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వే నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఎపెడమిక్ సెల్ సభ్యులు దేవసాని వాసుదేవ్, బి.దుర్గా గౌడు, డి. నాగరాజు,ఆరోగ్య కార్యకర్తలు, కాసుల జితేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్, సాయిరాం, సత్యనారాయణ, వెంకట్ రాములు, ఫీల్డ్ వర్కర్ రమేష్, విలేజ్ సెక్రటరీ వేణుగోపాల్, ఆశ కార్యకర్తలు ఏం.మంజుల,శ్యామల, జాంగిరమ్మ, నికిత. స్వామి ,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సీసీ దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్
నవంబర్ 4వ ఆదివారం ఎన్సీసీ దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్సీసీ అధికారి లెఫ్టినెంట్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఎన్‌సీసీ జెండా ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం సమావేశంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు హవల్దార్ సురేందర్ రెడ్డి, నీలా చంద్రం మాట్లాడుతూభారత సైన్యానికి చేయూతనం దించే వ్యవస్థగా ఎన్సీసీని తెలియజేస్తారని ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం సర్వీస్ అసోసియేషన్‌గా ఎన్సిసికి పేరు ఉందని మోడీతో పాటు ఎందరో నాయకులు, విద్యావేత్తలు శాస్త్రవేత్తలు విద్యార్థి దశలో ఎన్సిసి కేడిట్ గా ఉన్నారని తెలిపారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ గణపతి రావు మాట్లాడుతూ క్రమశిక్షణ దేశభక్తి ఐకమత్యం వంటి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ఎన్సీసీ విభాగం ప్రభుత్వ కళాశాలకు మంచి ఆభరణం వంటిదని కొనియాడారు ఎన్సిసి లో చేరే అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశం, డాక్టర్ ఎస్ మహేందర్, విజయభాస్కర్ రెడ్డి, రామచంద్రం అలివేలు వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -ములుగు :ములుగు మండలం సింగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ రహీం అధ్యక్షతన అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం అలంకరణతో ప్రారంభమై విద్యార్థినీ విద్యార్థుల నృత్యాలతో, ఉపన్యాసాలతో, నాటికలతో కార్యక్రమంలో పాల్గొని రాజ్యాంగం పై అవగాహన కల్పించుకున్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండ్ల స్వామి



నవతెలంగాణ-గజ్వేల్
ప్రజా ఉద్యమాలే ఊపిరిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) సిదిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ లోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సత్య సూర్య అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ సీఐటీయూ యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని డిసెంబర్ 1-2 తేదిలలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జరుగుతున్నాయని జయప్రదం చేయడానికి అన్ని రంగాల కార్మిక వర్గం, ప్రజలు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలిరావాలని, సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకృత ఆర్థిక విధానాల వలన ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయన్నారు. దేశ సంపదను బడా కార్పోరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ చట్టాలను అమలు చేయకూడదని సీపీఐ(ఎం)గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సిద్దిపేట జిల్లాలోని అన్ని వర్గాల, తరగతుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి,యువజన, మహిళల, వృత్తిదారుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని చట్టప్రకారం ఇవ్వాల్సిన పరిహారం హక్కుల అమలు కోసం, సిద్దిపేట జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఇప్పుడు జరిగే జిల్లా మహాసభలు తగిన కార్యాచరణను రూపొందించి అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇరబోయిన సురేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం రవిరాజ్, యూనియన్ నాయకులు గోదాల అశోక్, ఎండి సద్దాం, కామల మల్లేశం, కార్మికులు పాల్గొన్నారు.

ఏడి రాందాస్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

- యూఈఈయూ జిల్లా గౌరవ అధ్యక్షులు కాముని గోపాల్ స్వామి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్
ట్రాన్స్కో 132 కేవీ పాలమాకులలో ఎస్ఎన్జి గ్యాంగ్‌తో మెయింటెనెన్స్ చేయిస్తున్న తరుణంలో పాడుబడిన తాడుతోటి పని చేయించడం మూలంగా తాడు చేయటంతో కిందపడి ప్రమాదానికి కారకుడైన ట్రాన్స్కో ఏడి రాందాస్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యూఈఈయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి కార్మికుడు ప్రమాదానికి గురి చేసినటువంటి ట్రాన్స్కో ఏడి రాందాస్ ను విధుల నుంచి వెంటనే తొలగించాలన్నారు. ప్రతి ఏడాది సేఫ్టీ పరికరాలు అన్నీ కూడా డిపార్ట్మెంట్ ఇస్తున్నప్పటికీ స్థానికంగా ఉన్నటువంటి అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటువంటి అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రమాదానికి గురైనటువంటి కార్మికుడిని పరామర్శించి అతనికి పూర్తి ఆరోగ్యానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించే విధంగా యూనియన్ నుంచి కృషి చేస్తామని తెలిపారు. అతని పరామర్శించిన వారిలో యూఈఈయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ గుంటుపల్లి సధాకర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరీ రవికుమార్, నాయకులు విష్ణు సందీప్ సుధాకర్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు త్యాగానికైన సిద్ధం కావాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి
బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన భారత రాజ్యాంగ పరిరక్షణకు ఎంతటి త్యాగానికైన సిద్ధం కావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్‌లు అన్నారు. 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దళిత బహుజన ఫ్రంట్ చేపట్టిన భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమాన్ని శంకర్ తో కలిసి వెంకటయ్య మంగళవారం అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం లేక పోతే అణగారిన వర్గాల జీవితాలు ఎ చీకటొ మింగునొనని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై వుందన్నారు. డీబీఎఫ్ ప్రచారోద్యమానికి తన సంపూర్ణ మద్దతు ను ప్రకటించారు. నవంబర్ 26 భారత రాజ్యాంగ 75 వ దినోత్సవం నుంచి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు 60 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా డీబీఎఫ్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారొద్యమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రచారొద్యమంలో బాగంగా ప్రతి రోజు భారత రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ఞ చేద్దామన్నారు. డిసెంబరు 3న వికాలంగుల దినోత్సవం, డిసెంబరు 6 బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి, డిసెంబరు 10 న మానవ హక్కుల దినోత్సవం, ప్రతి నెల చివరన జరిగే పౌర హక్కుల దినోత్సవాలు సక్రమంగా జరపాలని తహసీల్దారు లకు వినతిపత్రాలు ఇచ్చి దినొత్సవంలో పాల్గొని చట్టాల పై ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. 60 రోజుల ప్రచారొద్యమం లో ప్రజల గోడు వినాలని కార్యకర్త లకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబాషి సంజీవ్, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడుతా

- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల: గ్రామాల అభివృద్ధికి పాటుపడు తామని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దానంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.44 లక్షల వ్యయంతో చేపట్టే గ్రా మ పంచాయతీ కార్యాలయం, గ్రంథాలయ భవనం, సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిచినప్పటినుంచి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తున్నానని, గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన వివిధ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడు తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేత-వెంకటాచారి, పీఏసీఎస్ చైర్మెన్ మెరుగు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ మహబూబ్ అలీ, పంచాయతీ కార్యదర్శి రంజిత్, మాజీ ఎంపీపీ కరుణాకర్, మాజీ సర్పంచ్ బుర్ర సబిత, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్ గౌడ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, ము స్త్యాల నాగేశ్వరరావు, ము స్త్యాల బాల నర్సయ్య డాక్టర్ గదరాజు చందు, అరిగె కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

29న దీక్షా దివాస్‌ను విజయవంతం చేయాలి



-ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేట

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నవంబర్ 29న దీక్ష చేయడం జరిగిందని, రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఆ రోజులను దీక్ష దివాసుగా చేసుకుంటున్నామని, 29న జరిగే దీక్ష దివాసును బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కోరారు. దీక్ష దివాస్ సన్నాహక సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ త్యాగాల ఫలితాన్ని రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆధ్వర్యంలో 29న ఉదయం 9 గంటలకు అమరవీరుల స్థూపానికి ముఖ్య నాయకులతో నివాళులు అర్పించి అనంతరం జిల్లా బీఆర్ఎస్ భవన్‌లో సమావేశం ఉంటుందన్నారు. వక్తలు మాట్లాడతారని తెలిపారు. సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు రాజమౌళి, ప్రతాపరెడ్డి, రాజనర్సు, రాధాకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

-సీఐటీయూలో చేరిన మర్కుక్ మండల ఆశా వర్కర్లు

నవతెలంగాణ-మర్కుక్



ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో ఆయన అధ్వర్యంలో ఆశా వర్కర్లు, సీఐటీయూ యూనియన్ లో చేరారు. ఆశ వర్కర్లకు సభ్యత్వం ఇచ్చి అనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. సీఐటీయూలో చేరిన ఆశాలు పొట్టోళ్ల భాగ్య (ఎర్రవల్లి) పెద్ది లక్ష్మి (నర్సన్నపేట), కొరివి నవనీత (శివారు వెంకటాపూర్)లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొట్టోల్ల దాసు తదితరులున్నారు.

గౌరవ సత్కారము పొందుట కొరకు దరఖాస్తులు

-జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారిగా షేక్ అహ్మద్

నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమములో ఎంపిక చేయబడిన అర్హులయిన క్రైస్తవ అభ్యర్థులు/ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వముచే గౌరవ సత్కారము పొందుట కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి.షేక్ అహ్మద్ తెలియజేశారు. సామాజిక సేవారంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాల్లో (10) ఏండ్లువిద్య, సామాజిక సేవా రంగాల్లో (30) ఏండ్లకు పైగా సేవ చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులు అని తెలిపారు. దరఖాస్తులను 05డిసెంబర్ లోగా తమ దరఖాస్తులను జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖకు అందచేయవలెను అన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులకు 30 మందికి ఎంబ్రాయిడరీ కిట్లను టీపీసీసీ కార్యదర్శి సభ్యులు, మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, మంగళవారం వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యవసాయం, ఇంటిపనికే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయం పెంచుకోవాలని ఉద్దేశంతోనే ఎంబ్రాయిడ్ కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు . ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బందారం సాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు దూల్మిట్ట మండలాల్లోని లింగాపూర్, సలాక్ పూర్, గ్రామాలలో ఉపాధి హామీ చట్టం నుంచి మంజూరైన పశువులపాక షెడ్ల నిర్మాణానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ చైర్మెన్ శ్వేతా చారి, వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోల సాయిలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ జెడ్పీటీసీ నాచకోని పద్మ వెంకట్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-మర్కుక్



ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ క్వాటర్స్ ఫైనల్స్ మ్యాచ్ మంగళవారం నిర్వహించారు. ఈ మ్యాచ్లో గజ్వేల్ టీం పై సింగాటం జట్టు విజయం సాధించింది. గొల్లపల్లి జట్టుపై హాలిడే హిటర్స్ జట్టు విజయం సాధించింది..మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అనంత రాములు చారి దక్కించుకున్నాడు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న గ్రీన్ ఆరోమా గౌరారం వారికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మెన్ చేస్ రాజ్ కృష్ణ, ఎర్రవల్లి సీనియర్ క్రికెటర్ శేఖర్ జగదీష్ , సందీప్ పాండ్యాక్రీడాకారులు, తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్ధిపేట

నేడు పట్టణంలోని 220కెవి/132కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్ధిపేట రూరల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం అయన మాట్లాడుతూ సిద్ధిపేట అర్బన్ మండలంలోని ఎన్సన్‌పల్లి, మిట్టపల్లి, పొన్నాల, యల్లుపల్లి, సిద్దిపేట రూరల్ మండలంలోని ఇర్కోడ్, తోర్నల్, వెంకటాపూర్, బుస్సాపూర్, రాఘవాపూర్, పుల్లూరు, బండచెర్లపల్లి, చిన్నగుండవెల్లి, చింతమడక, మాచపూర్, నారాయణరావుపేట సెక్షన్ లో నారాయణరావుపేట, లింగారెడ్డి పల్లి, కోదండరా వుపల్లి, బంజర్‌పల్లి, ఇబ్రహీంపూర్ లో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, పరిశ్రమల వారు తమకు సహకరించాలని కోరారు.

సిద్ధిపేట పట్టణంలో

సిద్ధిపేట 220 కె.వి/132 కె.వి సబ్ స్టేషన్‌లో మరమత్తుల నిర్వహణ కోసం బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ టౌన్ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం అయన మాట్లాడుతూ సిద్ధిపేట పట్టణం పూర్తిగా, శివారు గ్రామాలు అయిన లింగారెడ్డి పల్లె, గాడిచర్ల పల్లె, నర్సాపూర్, డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీ, రంగధాంపల్లి, గుండ్ల చెరువు, గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులందరూ, రైతులు తమకు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-మర్కుక్



కేజీబీవీ పాఠశాలలో చదువు చున్న బాలికలకు మౌలిక సదుపా యాలు తప్ప కుండా కల్పించాలని మర్కుక్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్, తహసీల్దారు ఆరిఫా, సూచిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పాఠశాలల్లో బియ్యం కూరగా యలు, పాఠశాలలో ఐటమ్స్, డ్రింకింగ్ వాటర్, పరిశీలించారు. కిచెన్ వంట ఐటమ్స్ కూడా పరిశీలించారు. పాఠశాల ఎస్ఓ భాగ్యలక్ష్మీ, ఉపాధ్యాయ బృందం, ఉన్నారు

ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టేసింది

-జిల్లా అదనపు కలెక్టర్, (రెవెన్యూ) అబ్దుల్ అమీద్

నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసిందని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఒక ప్రకటనలో తెలుపుతూ జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ తెలిపారు. ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ వాదనలను కోర్టు తిరస్కరించిందని, ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎం విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపుతూ ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసిందని అన్నారు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.లతో కూడిన ధర్మాసనం. పిటిషనర్ డాక్టర్ కౌల్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని, ఈ వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ నాథ్ వ్యాఖ్యానించారని అదనపు కలెక్టర్ తెలిపారు.

రాజ్యాంగం స్ఫూర్తిగా గ్రామాల అభివృద్ధి

- రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-కొండపాక

రాజ్యాంగం కల్పించిన అవకాశాల స్ఫూర్తిగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు మన ఊరిలో పనుల జాతర రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా దుద్దెడ శివారులోని రైల్వే ట్రాక్ నుంచి బందారం వరకు కిలోమీటరున్నర మట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా మంచిగా విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ మల్టి పర్పస్ వర్కర్స్ ఈజీఎస్ కూలీలనను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వసతులను పెంచేందుకు ఎంఎస్ఆర్ఈజీఎస్ ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల భాగస్వాములను చేసి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్తమ సేవలందించిన గ్రామపంచాయతీ వర్కర్స్, వంద రోజులు పని దినాలను పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలను, మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడంలో కృషి చేసిన ఉపాధి హామీ కూలీలను సన్మానించారు . ప్రజాపాలన ప్రజా దినోత్సవం , మన ఊరిలో పనుల జాతర రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీటికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సెట్విన్ అధికారి అమినా, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, ఉపాధిహామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం, దుప్పట్లు అందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-సిద్ధిపేట

హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, దుప్పట్లు అందించాలని ఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్‌లు ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా కమిటీ హాస్టల్లో సర్వే చేసినప్పుడు హాస్టల్ విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. భోజనం బాగాలేక సగం కడుపుకి తిన్న విద్యార్థుల బాధలు తాము చూసామని అన్నారు. భోజనాలు సరిగలేక అనేకమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రుల పాలు అయ్యారని అన్నారు. విద్యార్థులు మరణించిన సంఘటనలు ఉన్నాయన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు విద్యార్థులపై దిష్టి పెట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలని, ఎంతోమంది విద్యార్థులకు ఇంతవరకి దుప్పట్లు ఇవ్వని పరిస్థితి ఉందని, ఆ విద్యార్థులకు కూడా వెంటనే దుప్పట్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించుకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులను ఏకం చేసి దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజయ్ కుమార్, జిల్లా నాయకులు చిట్యాల సంతోష్ కుమార్, బత్తుల అభిషేక్ భాను, పెరకంజి సంతోష్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

శైలజ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన విద్యార్థి విభాగం



నవతెలంగాణ-సిద్ధిపేట

కొమురం భీం ఆసిఫాబాద్ వాంకిడి గిరిజన బాలికల పాఠశాలలో గత నెల 31న కలుషితమైన ఆహారం తిని, అనారోగ్యానికి గురై, నిమ్స్ ఆస్పత్రిలో 25 రోజులుగా చావుతో పోరాడి సోమవారం సాయంత్రం శైలజ మరణించడం చాలా బాధాకరమని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి అన్నారు. చిన్నకోడూరు మండల అధ్యక్షులు గుజ్జ రాజు, రూరల్ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, సిద్ధిపేట పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేష్ తో కలిసి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శైలజ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం రోజు ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాటి నుండి గత 11 నెల కాలంలో దాదాపుగా 43 మంది విద్యార్థులు మృతి చెందినట్లు తెలిపారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యగానే విద్యార్థి విభాగం భవించడం జరుగుతుందని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పునరావృతం అయితే కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను రాష్ట్రంలో తిరగనివ్వం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, సాయి చరణ్, వల్లెపు సంపత్, పడిగే లింగం, పిట్ల రాకేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న మడే లేశ్వర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను రజక సంఘం నాయకులు ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రజకుల ఆరాధ్య దైవం అయిన మడే లేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మడే లేశ్వర స్వామి ఆశీస్సులు చేర్యాల పట్టణ ప్రాంత ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, రాచకొండ శ్రీనివాస్, తుమ్మలపల్లి కనకయ్య బసవరాజు యాదగిరి, ఎర్రోళ్ల పరశురాములు, రాచకొండ సత్యం, బసవరాజు శ్రీశైలం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్ మంగోల్లు చంటి, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి,బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం,ముస్త్యాల నాగేశ్వరరావు, వడ్లకొండ శ్రీనివాస్, వకులాభరణం నరసయ్య, కూరపాటి మధుసూదన్, పచ్చి మడ్ల సిద్ధిరాములు, పచ్చిమడ్ల మానస,డాక్టర్ గజరాజు చం దు, కందుకూరి సిద్ధి లింగం, చింతల పరశురాములు, పాక పరశురాములు, ఎన్నారెడ్డి, యాట బిక్షపతి పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-దుబ్బాక



ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన దుబ్బాక మున్సిపల్ కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు పట్టణానికి చెందిన నారం కిషన్ (42) వ్యక్తిగత పని నిమిత్తం లచ్చపేటకు వెళ్లి దుబ్బాకకు తిరిగి వస్తుండగా మరో బైక్ పై పట్టణానికి చెందిన గన్నె శ్రీనివాస్ రెడ్డి లచ్చపేటకు వెళు న్నాడు. ఈ క్రమంలో గంగమ్మ దేవాలయం వద్దనున్న టీ పాయింట్ సమీపంలో వీరిరువురి బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరూ కింద పడ్డారు. ఇరువురి తల, చేతులకు తీవ్ర గాయాలవడంతో దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నారం కిషన్‌ను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేయగా గాంధీలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. గన్నె శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి భార్య నారం జయశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎన్నికల సరళిపై విద్యార్థిని, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో మంగళవారం మాదిరి పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం ఐదుగురు విద్యార్థులను బరిలో ఉంచి, ఎన్నికలు నిర్వహించగా 44 ఓట్లతో సాయికుమార్ అనే విద్యార్థి విజయం సాధించారు. ఈ మాదిరి ఎలక్షన్స్‌ను నిజమైన ఎలక్షన్స్ లాగానే బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ ఏజెంట్లు, ఎన్నికల్లో ఉపయోగించే అన్ని వస్తువులను ఉపయోగించి విద్యార్థులకు గుర్తుండిపోయేలా అవగాహన కల్పించారు. అనంతరం విన్నర్స్‌ను ప్రకటించిన ప్రధానోపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై, ఎన్నికల సరళిపై అవగాహన కలిగి ఉండాలని ఈ యాక్టివిటీ చేయించామన్నారు. అనంతరం యాక్టివిటీలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రామకృష్ణ, కల్ రాం నాయక్, సుధాకర్ వెంకటేశ్వర్, రమేష్, చంద్రమౌళి, పీఈటి రవి, సీఆర్పి ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

మూడో మహాసభలను జయప్రదం చేయాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్



నవతెలంగాణ -దుబ్బాక

డిసెంబర్ 1, 2 తేదీల్లో గజ్వేల్ పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సీపీఐ(ఎం) సిద్ధిపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఈ మహాసభలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ కోరారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో పరిపాలన చేస్తుందని విమర్శించారు. అదానీకి సంబంధించిన లంచాలు ఇవ్వచూపిన వ్యవహారంపై అమెరికాలో కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ కార్పొరేట్ విదేశీ, స్వదేశీ దార్లకు అప్పగిస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సీపీఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నదని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకృత ఆర్థిక విధానాల వలన ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల,మతాల ప్రాతిపాదికన ప్రజలను విడదీస్తూ దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని, రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి పూనుకుంటుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేదలపై మోయలేని భారాలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుకు పూనుకోవాలని, గత ప్రభుత్వాలు మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే ప్రజలు సహించబోరని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఈ బహిరంగ సభలో జిల్లాలోని ప్రజానీకం, కార్మిక వర్గం, రైతాంగం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన, దుబ్బాక టౌన్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, మండల నాయకులు ఎండీ సాదిక్, మల్లికార్జున్, ఎండీ సాజిద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవనంలో జాతీయ న్యాయ దినోత్సవం



నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర హైకోర్టు, రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట కోర్ట్ భవనంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్ పర్సన్ సాయి రమాదేవి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆమోదించిన రోజు 26 నవంబర్ అని తెలిపారు. రాజ్యాంగాన్ని అందరు గౌరవించాలని తెలిపారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను అందరు గౌరవించాలని అన్నారు. భారత రాజ్యాంగములో ఉన్న హక్కులతో పాటు భాధ్యత లను కూడా గుర్తించాలని సూచించారు. భారత రాజ్యాంగ ప్రవేశిక ను కోర్ట్ స్టాఫ్, అడ్వకేట్స్, పోలీస్ సిబ్బంది తో ఆమె చదివించడం జరిగింది. ఈ కార్యక్రములో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎస్. స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లే, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావని యాదవ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ -దుబ్బాక

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేల పట్ల పక్షపాత ధోరణి వహించకుండా దుబ్బాక అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాటుగా ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడంతో దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామంలో ఎమ్ఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.1 లక్ష 13 వేలతో నిర్మించ తలపెట్టిన ఫామ్ పాండ్ పనులకు రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య తో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఈజీఎస్ ద్వారా ఎక్కువ రోజులు పని చేసిన బైతి దుర్గవ్వను, మొక్కల రక్షణలో విశేష సేవలు అందించిన వనసేవక్ రాములు ను, శానిటేషన్ విభాగంలో సేవలందిస్తున్న జె.బాబులను శాలువాలతో సత్కరించారు. రూ.10 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తనిఖీ

అనంతరం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, కలుగుతున్న అసౌకర్యాలను ఆరా తీశారు. అనంతరం మెడిసిన్ స్టోర్‌ను, అక్కడి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు ఆలస్యంగా హాజరవడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి సకాలంలో డ్యూటీకి రాని వైద్యులు, సిబ్బందిని సస్పెండ్ చేయాలని కోరారు. ఆసుపత్రి అంతా కలియ తిరుగుతూ రోగులను పరామర్శించారు. విధుల్లో అలసత్వం వహించే వారిపట్ల ఆసుపత్రికి చెడ్డపేరు వస్తుందని అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఆ తర్వాత మండల పరిధిలోని రాజక్కపేటలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్లు, పీఏసీఎస్ చైర్మెన్ కైలాష్, ఏపీడీ శివాజీ, ఎమ్మార్వో సంజీవ్ కుమార్, ఎంపీడీవో భాస్కర శర్మ, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వికలాంగ కూలీలకు సన్మానం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటకుంటతండా గ్రామపంచాయతీ పరిధిలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న మనసేవకుడు చంద్రయ్య, వికలాంగురాలు రాజమణిలకు కార్యదర్శి సుచరిత ఆధ్వర్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుగులోతు రాజు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరూ అన్ని హక్కులను పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సారయ్య, మాలోతు శంకర్ నాయక్, భూక్య కొమురెల్లి, ఈర్యా, బాల్య, రాజు, లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుక్కాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ- తొగుట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంబించారు. మంగళవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో కాశి ఇళ్లలో రూ.35 లక్షల సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ పనులను మంజూరు చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ దుబ్బాక నియోజక వర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ రామ కృష్ణారెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, దుబ్బాక నియోజకవర్గ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, (అమర్) మండ ల కాంగ్రెస్ అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

నేషనల్ లెవెల్ వాలీబాల్ టీంకు జయ హాసిని

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



పిల్లలు ఏ రంగంలో మక్కువ చూపి తే ఆ రంగంలో పిల్లలను ప్రోత్సహిం చాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ అన్నారు. మంగళవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు న్న సంతోష్ కుమార్ కుమార్తె నేషనల్ ఆటలకు సెలెక్ట్ అయ్యారు. అనంతరం సిద్దిపేటలో సీపీ కార్యాలయంలో ఎస్‌జీఎఫ్ అండర్ 14 నేషనల్ వాలీబాల్ టీంకు సెలెక్ట్ అయిన జయ హాసిని సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ హాసిని వాలీబాల్ టీంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ డిపార్ట్మెంట్ పేరును నిలబెట్టాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభ త్వం క్రీడలకు పెద్దపీట వేయడం జరుగు తుందన్నారు. నేషనల్ లెవెల్ వాలీబాల్ గేమ్స్ ఉత్తరప్రదేశ్ వారణాసిలో డిసెంబర్ 10 నుండి 14 వరకు జరుగుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏసీపీలు పురుషోత్తం రెడ్డి, మధు,రవీందర్, గజ్వేల్ సిఐ సైదా,సంతోష్ కుమార్ కానిస్టేబుల్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ వాహనం 28న వేలం

నవతెలంగాణ-చేర్యాల

దూలిమిట్ట మండలంలో ఇటీవల హెూండా డియో టెంపరరీ టీఎస్ 07 బిఈటీఆర్ 9942 గల వాహనంపై గుడుంబాను తరలిస్తుండగా పట్టుకున్నామని ఎక్సైజ్ ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ పట్టుబడిన వాహనాన్ని ఈ నెల 28 న చేర్యాల ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు వాహనం రేటులో 25 శాతం నగదు రూపంలో వేలానికి ముందుగా జమ చేసి వేలంలో పాల్గొనాలని, వాహనం ఖరీదు రూ.25 వేలు ఉంటుందన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 27 నవంబర్ 2024 | www.navatelangana.com

విద్యార్థిని శైలజ మృతి ప్రభుత్వ వైఫల్యమే

-బీఆర్ఎస్వీ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని శైలజ అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మృతి చెందడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని విద్యార్థిని మృతికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని బీఆర్ఎస్వీ నాయకులు మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతరహిత్యంగా వ్యవహరించడం వల్లే గురుకులాల్లోని ఆహారం కల్తీమయమవుతూ విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గిరిజన విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం బాధ్యతగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నాయకులు రావుల రాజు, బొర్ర సురేష్ కుమార్,కొరివి తిరుపతి, చాతనవేణి మహేశ్, బిగుల్ల మోహన్ పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం

-కాంగ్రెస్ నాయకులు చెందిరెడ్డి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం క్రికెట్ కప్పు టోర్నమెంట్ ద్వారా క్రీడాలను ప్రోత్సహించడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు చెందిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం టోర్నీ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోపులాపూర్ పొన్నాల మధ్య మ్యాచ్ జరగదా గోపులాపూర్ గెలుపొందిందని, తడకపల్లి కింగ్స్, నవ చైతన్య జట్ల మధ్య పోటీ జరగగా తడకపల్లి కింగ్స్ గెలుపొందిందని, చర్ల అంకిరెడ్డి పల్లె, ఇబ్రహీం నగర్‌ల మధ్య మ్యాచ్ జరగగా ఇబ్రహీం నగర్ గెలుపొందిందని, హనుమాన్ యూత్, ఖాదర్ పురల మధ్య పోటీ జరగగా హనుమాన్ యూత్ విజయం సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును రాజశేఖర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో టిసిపి ప్రతినిధి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈజీఎస్ పనుల జాతర




నవతెలంగాణ-మర్కుక్

ఈజీఎస్ పనుల జాతర భాగంగా మండల పరిధిలోని చేబర్తిలో వన సేవకులకు, ఉపాధి హామిలో 100 రోజులు నిండిన ఉపాది కార్మికులకు తహసీల్దారు, చేబర్తి ప్రత్యేక అధికారి అరిఫా ఉపాధి పనులను ప్రారంభించి, కూలీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సిద్దేశ్వర్, ఉపాధిహామి టీఏ రాజు,ఎఫ్ఎ లత,రైతులు ,తదితరులున్నారు

బీసీలకు కాంగ్రెస్‌లో న్యాయం జరిగేనా..?

- నాయినికి నామినేటెడ్ పదవి దక్కేనా..?
- మున్సిపల్ పీఠంపై కన్నేసిన గాడి పల్లి
- నర్సారెడ్డి, మైనంపల్లి చుట్టు తిరుగుతున్న గజ్వేల్ కాంగ్రెస్ రాజకీయం



నవతెలంగాణ-గజ్వేల్


గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీల్లో బీసీలే ఎక్కువ రాణిస్తున్నారు. అయితే రాజకీయపరంగా అనిచి వేయబడుతున్నారు. ఒక్కొక్క పార్టీలో ఒక్కొక్క తీరుగా కనిపిస్తుంది. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గంలో బీసీల పరిస్థితి ఒక్కొక మండలంలో ఒక మాదిరిగా ఉందని చెప్పాలి. ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బీసీల ప్రాధాన్యత తగ్గుతూ వస్తుంది. కౌన్సిలర్ వరకు పరిమితం చేస్తున్నారు. మరింత స్థాయికి ఆయా రాజకీయ నాయకత్వం బీసీల పట్ల కొంత వివక్ష చూపుతున్నారని విమర్శలు ఉన్నాయి. అటు కాంగ్రెస్ , ఇటు బీ ఆర్ ఎస్. బీ జే పీ లో ఉన్నారు. ఎప్పుడో ఒకసారి చుక్క తెగి పడినట్లు బీసీలకు ఛాన్స్ వస్తుంది. గజ్వేల్ కాంగ్రెస్ నాయకత్వం నామినేటెడ్ పదవుల విషయంలో బలమైన బీసీ నాయకులకు అన్యాయం జరిగిన విషయాన్ని పార్టీలో కార్యకర్తలు, నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి నాయిని యాదగిరికి కాకుండా జగదేపూర్ మండలం గొల్లపల్లికి చెందిన నరేందర్ రెడ్డికి కట్టబెట్టింది అధిష్టానం. దీంతో గజ్వేల్ కాంగ్రెస్ లో అసంతృప్తి బలంగా బీజం వేసింది. అన్ని మండలాల్లో కాంగ్రెస్‌లో రెండు గ్రూపులుగా ఒక వర్గం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చుట్టూ, మరో వర్గం మైనంపల్లి హనుమంతరావు చుట్టూ గజ్వేల్ రాజకీయం సుడి ముట్టుతుంది. కాంగ్రెస్‌లో చేరిన గాడి పల్లి భాస్కర్ కు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ పదవి ఇస్తామని పూర్తి భరోసా నర్సారెడ్డి ఇచ్చారు.

నాయిని యాదగిరి



మున్సిపల్ పీఠాన్ని ఆశిస్తున్న నాయిని యాదగిరికి నామినేటెడ్ పదవి ఇస్తామని ఒప్పించి గాడి పల్లికి భవిష్యత్తులో మున్సిపల్ చైర్మెన్ పదవి ఇచ్చేందుకు ఒప్పించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రస్తుతం బలమైన మాస్ లీడర్ గా మారిన నాయిని యాదగిరి, గాడి పల్లి భాస్కర్ ఎమ్మెల్యేల స్థాయి క్యాడర్ ఫాలోయింగ్ ఉంటుంది. ఇప్పటికైతే కాంగ్రెస్లో నాయిని యాదగిరి కి మైనంపల్లి భరోసా ఇచ్చిన అన్యాయం జరిగిందని సొంత పార్టీ నాయకులు కార్యకర్తలు వాపోతున్నారు. సీఎం యాదగిరికి పరిచయం ఉండటం వల్ల చైర్మెన్ పదవులు దక్కే అవకాశం కనిపిస్తున్నా, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వం వహిస్తున్నందున కీలకంగా మారింది.

-గాడి పల్లి భాస్కర్..



గజ్వేల్‌లో మరొక బీసీ నేత గాడి పల్లి భాస్కర్ గజ్వేల్ మున్సిపల్ స్థానంపై రెండోసారి కన్నేశారు. రాజకీయ మార్పుల వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్లోకి గాడి పల్లి భాస్కర్ చేరారు. పార్టీలో చేరిన రోజే గజ్వేల్ మున్సిపల్ స్థానాన్ని ఇస్తామని, దీంతో పలు వార్డుల్లో తన వర్గ కార్యకర్తలకు నాయకులకు తిరిగేలా ప్రణాళిక రచించుకుంటున్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ లోకి మరికొంత నాయకులు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా గజ్వేల్ రాజకీయాలు మాజీ ఎమ్మెల్యేలు నర్సారెడ్డి, హనుమంతరావు చుట్టూ తిరుగుతున్నాయని కార్యకర్తలు, నాయకులు అంటున్నారు.

పట్టణ నిరాశ్రయుల వృద్ధ ఆశ్రమంలో భోజనం పంపిణీ



నవతెలంగాణ-సిద్ధిపేట

సంహిత్ పదో జన్మదిన సందర్భంగా స్థానిక పట్టణంలోని పట్టణ నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో భోజనము, పండ్లు పంపిణీ చేసినట్లు అలయన్స్ క్లబ్ ప్రతినిధి ఆత్మ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ జిల్లా గవర్నర్ బాలచంద్రము, వనజ, వైస్ గవర్నర్ సోమశివకుమార్, రీజియన్ చైర్మెన్ ధనుంజయ, మిత్ర క్లబ్ అధ్యక్షులు కైలాసం, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ నూతన గృహప్రవేశానికి. బీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు గులాం అహ్మద్ అజీజ్, సయ్యద్ యూసుఫ్ ఉద్దీన్, చెప్పాల రాజు తదితరులు పాల్గొన్నారు. నూతన గృహప్రవేశం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఆర్డీఎఫ్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ఈనెల 23వ తేదీ సిద్దిపేటలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో నారాయణరావుపేట మండలం మాటేండ్ల ఆర్డీఎఫ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని 16 మెడల్స్ తో పాటు ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ 1వ తేదీన మంచిర్యాలలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెట్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-12 లాంగ్ జంప్ విభాగంలో నీలం అశ్వద్ యాదవ్, అండర్-10 , 300 మీటర్ల పరుగు విభాగంలో చుక్క శ్రీహన్వి పాల్గొంటారు. రాష్ట్రస్థాయికి ఎంపికయినా విద్యార్థులను పాఠశాల కరెస్పాండంట్ నర్సింగోజు విష్ణుమూర్తి, అసిస్టెంట్ హెడ్ మాస్టర్ గంట మల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను వారిని అభినందించారు.

మర్కుక్ వాలీబాల్ క్రీడాకారులకు సన్మానం


-మర్కుక్ మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

ఇషా ఫౌండేషన్ నిర్వహించిన గ్రామోత్సవం వాలీబాల్ పోటీలు గజ్వేల్ లో నిర్వహించారు. అందులో భాగంగా మర్కుక్ వాలీబాల్ టీం నాలుగో స్థానంలో నిలిచింది. టీం సభ్యులను మర్కుక్ బీజేపీ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి క్రీడాకారులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయాలను సాధించాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సంతోష్ కుమార్, కనమైన నవీన్, భాస్కర్, అభి, వంశి, బాబ్లు, అంజి, నరేష్, కరుణాకర్, వారితో పాటు బీజేపీ నాయకులు సంజీవ్ రెడ్డి, మైసీగారి బాలకృష్ణ, శ్రీపాల్ రెడ్డి, తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మెన్



నవతెలంగాణ-కొండపాక

దొమ్మాట మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య మంగళవారం సాయంత్రం పరామ ర్శించారు. ఆయన సతీమణి అనంతలక్ష్మి, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపాడు.

"పనుల జాతర"ప్రారంభం..



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని మండల పరిధిలోని ముత్తన్నపేట, బెజ్జంకి క్రాసింగ్, గాగ్గిల్లాపూర్ గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి వరద రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీలో అత్యధిక రోజులు పనిచేసిన కూలీలు, పరిశుభ్రత పారిశుద్ధ్యం పెంపొందించేందుకు కృషి చేసిన వారిని శాలువ కప్పి సన్మానించారు. అనంతరం అమృత సరోవర్ చెరువు కట్టపై నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ పీఠికను ఉపాధి హామీ కూలీలచే చదివించారు. ఎంపీడీఓ కార్యాలయంలో చేపట్టిన సమగ్ర సర్వే వివరాల నమోదును పరిశీలించారు. ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ,ఎంపీడీఓ ప్రవీణ్, ఏపీఓ రాజబాబు, ఉపాధి హామీలు కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

-పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

ప్రజా పాలన,ప్రజా విజయోత్సవాలు,రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మండల పరిధిలోని నర్సింహ పల్లి గ్రామ పంచాయతీ కార్మికులను శాలువ కప్పి సన్మానించారు. ప్రత్యేకాధికారి నాగరాణి, పంచాయతీ కార్యదర్శి మునీర్, మాజీ ఉప సర్పంచ్ కుంట హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు హజరయ్యారు.

ప్రజా పాలన- ప్రజా విజయోత్సవ, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-రాయపోల్

ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు గ్రామాల్లో నిర్వహించి ఉపాధి హామీ పథకంనకు సంబంధించిన పనులను ప్రారంభించడం జరిగిందని రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్,దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రజా పాలన విజయత్సవాల్లో బాబు నాయక్, దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి, దీపాయంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలలో ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానిలో భాగంగా మన ఊరిలో పనుల జాతర ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఫార్మ్ పాండ్స్,క్యాటిల్ షెడ్స్,గ్రావెల్ రోడ్డు,ల్యాండ్ డెవలప్మెంట్ పనులు, హర్టికల్చర్ పనులు, ఇంకుడు గుంతలు పనులు ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీకి ఒకరికి సన్మానం చేయడం జరిగింది. నర్సంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలికి, గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎంపీడీవో బాలయ్య, ఏపీవో రాము, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ప్రసాద్, దౌల్తాబాద్ ఏపీవో రాజు, పంచాయతీ కార్యదర్శులు గోపి, శ్రవణ్, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో జీవితంలో ప్రశాంతత కలుగుతుంది

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ- రాయపోల్

ఆధ్యాత్మికత భక్తి శ్రద్ధలతో జీవితంలో ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆంజనేయ సహిత శివ పంచాయతన నూతన దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయానికి మారుపేరుగా నిలిచే ఆంజనేయస్వామి ఆరోగ్య దైవమని అన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రహీముద్దీన్, నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, చంద్రారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దేశబోయిని నర్సింహులుకు సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గజ్వేల్ చెందిన ప్రముఖ సామాజిక ప్రజా సేవకులు సేవా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులుని 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర వారు సమాజ సేవను గుర్తించి నేడు నెహ్రూ యువ కేంద్ర అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ జి కిరణ్ కుమార్ చేతుల మీదుగా శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బొకరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ సమాజ సేవ చేస్తే ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు. సమాజం నాకేమిచ్చింది అని కాకుండా సమాజానికి నేనేం చేస్తున్న అని తపించే వ్యక్తిగా నాకు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సన్మానం జరగడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఇంక రానున్న రోజుల్లో సమాజ హితంలో భాగ్యస్వామ్యం అవుతానని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- జిల్లా ప్రాజెక్టు అధికారి రాజయ్య



నవతెలంగాణ-రాయపోల్

అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు అధికారి రాజయ్య అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరను చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. సన్న వరి ధాన్యం ఎంత ఉన్న కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని బోనస్ ధర కల్పించి మరీ కొనుగోలు చేస్తామన్నారు. దళారులకు దాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దని సూచించారు. అధికారులు, రైతులు సమన్వయంతో వ్యవహరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి, సీసీ విజయలక్ష్మి, సీఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



నవతెలంగాణ-కొండపాక

ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని గురుకుల పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నర్సింగరావు, చిట్యాల నరసింహులు, టీఆర్జీ పిఎ రాష్ట్ర నాయకులు సానాది నరసింగ రావు అన్నారు . మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని చౌదరి శైలజ (14) ఇటీవల అస్వస్థతకు గురై, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించిన సంఘటన సమాజాన్ని విషాదంలో ముంచెత్తిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై ముందుగా స్పందించడం, తగిన చర్యలు తీసుకోవడం ప్రతి విద్యా సంస్థ బాధ్యతన్నారు.

కాలువల నిర్మాణంపై రైతులకు అవగాహన

- ఆర్డీఓ రామ్మూర్తి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణంపై మంగళవారం జనగామ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి హాజరై మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో కాలువ నిర్మాణానికి భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తుందని, రైతులు తప్పనిసరిగా నిర్మాణానికి సహకరించాలని కోరారు. రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే డైరెక్ట్‌గా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరెడ్డి, ఏసీపీ వాసాల సతీష్, కార్యదర్శి జమునరాణి, ఆర్ఐ యాదగిరి, ఇరిగేషన్ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నంగునూరు మండల నూతన కమిటీ

నవతెలంగాణ-నంగునూరు

ఎమ్మార్పీఎస్ నంగునూరు మండల అధ్యక్షుడిగా రంగదాం బాను ఎన్నికయ్యారు. నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగదాం భానుకి మండల అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి పల్లాటి రాజు మాదిగ ఎన్నుకున్నారు. ఎంఎస్పీ నంగునూరు మండలం అధ్యక్షులుగా దేవులపల్లి బాలరాజు మాదిగ, నంగునూరు మండలం అధికార ప్రతినిధి శంకర్ మాదిగ ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథిగా లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు మల్లిగారి యాదగిరి మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు సామ్రాట్ ప్రకాష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు ఆరెపల్లి కనకయ్య మాదిగ, మండల ఇన్చార్జి ఎల్లమ్మ చెరువు యాదగిరి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో ముగిసిన వరల్డ్ మ్యాజిక్ షో కార్యక్రమం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ మెజీషియన్ అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ మ్యాజిక్ షో శనివారం ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ గజ్వేల్‌లో మొట్టమొదటిసారిగా వరల్డ్ మ్యాజిక్ షో నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ సోమేశ్వర్ రెడ్డి, మధు బాబు, చంటి, ప్రభాకర్ రెడ్డి, విశ్వనాథ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి రాజ్, నాయకులు అయిత సత్యనారాయణ, దయ్యాల యాదగిరి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు చేశారు



నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తయిన ఆరు గారంటీలు ఎక్కడ అమలు చేశారని మిరుదొడ్డి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, జిల్లా నాయకులు తోట కమలాకర్ రెడ్డి, సుకూరు లింగంలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఏ పథకం అమలు చేశారని బహిరంగంగా చెప్పాలని అన్నారు. పేద ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కూలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. నేడు పథకాల అమలు చేస్తున్నామని సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఒకసారి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాస కిష్టయ్య రెడ్డి, కోఆప్షన్ సభ్యులు హైమద్ మాజీ సర్పంచ్ బాల నరసింహులు, సత్యనారాయణ భైరయ్య, నరసింహారెడ్డి, ధర్మారం బాబు ఐలయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

వసతి గృహాన్ని సందర్శించిన జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మండలంలోని టీజీడబ్ల్యూఆర్ఎస్ బాలికల వసతి గృహ పాఠశాల దాతర్ పల్లి, టీఎస్ బాలుర వసతి గృహ పాఠశాలలను మండలం ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో సిహెచ్ ఎల్లయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గురుకుల పాఠశాలల్లోని వంటశాలలను పరిశీలించి, విద్యార్థులకు పౌష్టికాహారం సరియైన సమయానికి అందిస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మరుగు దొడ్లు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌లకు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. ఈ తనిఖీలో భాగంగా మండల ఎంపీడీఓ శేషాద్రి, ఎంఈఓ పర్వతి సత్యనారాయణ, ప్రిన్సిపల్ మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దివస్

నవతెలంగాణ-సంగారెడ్డి



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దివస్" జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ మందుల నాగరాజు, కసిని వాసు అసెంబ్లీ కో కన్వీనర్ మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గౌడ్ జిల్లా కార్యదర్శి ఎల్లన్న, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, నరేష్ నాయకోటి రాములు, శ్రీనివాస్ రెడ్డి, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం

ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను సంఘటితంగా ఎండగడదామని జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు మంగళవారం పటాన్‌చెరులో ఐ ఎన్‌టియుసీ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు హెచ్.పీ గ్యాస్ గోదాము ప్రక్కన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్పొరేట్ ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్రాన్ని తాకట్టు పెడుతుందని మండిపడ్డారు. స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు మన దేశ సంపదలను ఆదాని, అంబానీ పెట్టుబడి దారి వ్యవస్థకు సహకరిస్తున్నారని ప్రత్యక్షంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయలకు ప్రజలను ఊబిలో నెట్టివేసిందని తీవ్రంగా ఆరోపించారు. రాష్ట ఐఎన్‌టియుసి నాయకులు ఒడిఫ్ జేసియేం 3 పి జనార్ధన్ రెడ్డి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్‌లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రజా కార్మిక రైతు వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని విమర్శించారు. జాతీయ సహజ వనరుల ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ స్వదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుందని, దేశంలో డీజిల్ పెట్రోల్ వంటగ్యాసు ఇతర నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచిందని చెప్పారు. పార్లమెంటులో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా పార్లమెంటులో ఆమోదించుకున్న విజ్ఞత నరేంద్ర మోడీ ప్రభుత్వానికే చెల్లుతుందని విమర్శించారు. కార్మికులు కష్టపడి సాధించుకున్న 44 చట్టాలను 29 చట్టాలుగా చేసి వాటిని ఇంకా 4 కోడ్లుగా విభజించి చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా ఆ 4 కోడ్‌లను బే షరతుగా రద్దుచేసి 44 చట్టాలను కార్మికులకు అనుకూలంగా యధావిధిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐఎన్‌టియుసి నాయకులు చంద్రమౌళి, విజయ్, రాజు, అమర్ యాదవ్, మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, అతీక్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాజ్యం, శివశంకర్, పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మన ఊరిలో పనుల జాతర



నవతెలంగాణ- చిన్నశంకరంపేట

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మంగళవారం మన ఊరిలో పనుల జాతర పనులను ఎంపీడీవో దామోదర్ ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మార్చి 30వ తేదిలోగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశాలు జారి చేశారు. ఖాజాపూర్, కొండాపూర్, సూరారం, తదితర మండలంలోని అన్ని గ్రామాలలో పనులు ప్రారంభమయ్యాయి.

ఓటర్ లిస్టులో పేర్లు సరి చూసుకోవాలి

ఎంపీడీవో ఉమాదేవి



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో ఉన్న గ్రామాల్లో ఓటరు జాబితాలో నమోదు కార్యక్రమంలో భాగంగా రెండు మండలాల్లో 486 అదనపుగా ఓటర్లుగా నమోదయ్యారని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతిలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా పార్టీల మండల అధ్యక్షులు తప్పకుండా హాజరుకావాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాత్రమే హాజరయ్యారు. మిగతా పార్టీల అధ్యక్షులు హాజరు కాలేదు. వచ్చిన వారితో ఆమె మాట్లాడారు. అదనంగా ఓటర్ జాబితాలో నమోదైన లీస్టును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ విగ్నేశ్వర్ పాల్గొన్నారు.

వివిధ వరి విత్తనాల కోసం రైతులకు అవగాహన



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో వచ్చే యాసంగిలో వేసేందుకు వివిధ రకాల వరి విత్తనాల కోసం మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ కి చెందిన విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. తాము సూచించిన వివిధ రకాల వరి విత్తనాలు వేయడం వల్ల వరి దిగుబడి పెరగడమే కాకుండా అగ్గి తెగులు, ఉల్లికోడు, తెల్ల దోమ వంటి పురుగులు వచ్చే అవకాశం ఉండదన్నారు . దీంతోపాటు వ్యాధులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పూజిత, సాత్విక, శిరీష, శ్రీవాణి, స్నేహ, శ్రావ్య, చందన గ్రామ కార్యదర్శి మల్లేశం, గ్రామస్తులు వెంకటేశం, తిరుపతి రెడ్డి, పెంటయ్య తదితరులు ఉన్నారు.

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింలు

నవతెలంగాణ-చిలిపిచేడ్ : చిలిపిచేడ్ మండల నూతన ఎస్సైగా నర్సింలు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై యాదగిరి బదిలీపై వెళ్ళగా అతని స్థానంలో ఎస్సై నర్సింలు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడడంలో కృషి చేస్తాననీ తెలిపారు. ఫిర్యాదుదారులకు అనునిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సమగ్ర సర్వే నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి



నవతెలంగాణ-వెల్దుర్తి

గత 25 రోజుల నుంచి కుటుంబ సమగ్ర సర్వే ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి డేటా పూర్తి చేసి ఎంపీడీవో కార్యాలయంలో ల్యాప్టాప్‌లతో బిజీ బిజీగా పనిలో నిమగ్నమయ్యారు. మంగళవారం ఎంపీడీవో ఉమాదేవి ఎన్యుమరేటర్లలకు పలు సూచనలు సలహాలు చేశారు. సరిపడ కంప్యూటర్‌ను సమకూర్చుకొని సర్వే వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీఓ విగ్నేశ్వర ఉన్నారు.

గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ నర్సాపూర్:

నర్సాపూర్‌లోని స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి తెలిపారు. 9వ తెలంగాణ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌లో నర్సాపూర్ గురుకుల విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఈ నెల 23, 24 రోజున మెదక్ మాసాయిపేట్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొని గురుకుల విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచారన్నారు. ఈ మేరకు గురుకుల విద్యార్థులైన క్రీడాకారులు రాహుల్, శ్రీరామ్, విజయ్, సంతోష్ జాతీయ స్థాయికి ఎంపికైన వారిని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, పిడి లక్ష్మణ్, పిఈటి రాజు, లింగం, ఉపాధ్యాయుల బృందం క్రీడాకారులను అభినందించారు.

పెద్ద చింతకుంటలో ప్రజాపాలన విజయోత్సవాలు



మొక్కలు నాటిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం గ్రామాల్లో ప్రజా పాలన ప్రజా ఉత్సవాలు సందర్భంగా మన ఊరిలో పనులు జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మొక్కలు నాటారు. పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన వీరయ్య పొలంలో హార్టికల్చర్ జామ చెట్ల పెంపకం పనుల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, ఎంపీడీవో మధులత, మున్సిపల్



చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహిముద్దీన్ , ఏపీఓ అంజిరెడ్డి, ఈసీ ముజీబ్, మాజీ సర్పంచులు, శివకుమార్, జితేందర్ రెడ్డి, రవి, శివకుమార్, టిఏలు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవాల సందర్భంగా గ్రామసభలు

నవతెలంగాణ-న్యాల్ కల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. బసంతపూర్, ఉమనా పూర్, మామిడిగి, న్యాల్ కల్, తదితర గ్రామాల్లో వర్మి కంపోస్టు, నర్సరీ, ముగ్గులు వేసి ఉపాధి 2024 /2025 సం,గాను పనుల నిర్వహణపై గ్రామస్తులతో ఉపాధి కూలీలు నాయకులు హాజరై



గ్రామసభలు నిర్వహించారు. ఉపాధి పనుల మహోత్సవ కార్యక్రమాలో మండల అధికారులు, నాయకులు, గ్రామపంచాయతీ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలు ఉత్తమ మల్టీ వర్కర్స్ ఉపాధి కూలీలకు పలు గ్రామాల్లో శాలువాతో సన్మానం చేశారు. తహశీల్దార్ భూపాల్, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, ఎంపీడీవో, ఏపీఓ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుణవంత్ పాటిల్, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జగనాథ్ రెడ్డి, జగనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ జగనాథ్ రెడ్డి, గ్రామాల సెక్రటరీలు ధనరాజ్, కిషన్ రెడ్డి, పలువురు నాయకులు ఉపాధి కూలీలు ప్రజలు పాల్గొన్నారు..

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం మా సంస్థ కృషి

పార్కర్ హనీఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీరామ్ వెంకట్ రామన్, మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి

రామేశ్వరంబండలో అదనపు తరగతి గదులు ప్రారంభం



నవతెలంగాణ-పటాన్ చెరు

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం మా సంస్థ కృషి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పార్కర్ హనీఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీరామ్ వెంకట్ రామన్, మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి లు అన్నారు.పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామపంచాయతీ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో పార్కర్ కంపెనీ సహకారంతో మెడ్వాన్ ఎన్జీవోస్ సంస్థ నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను పార్కర్ హనీఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీరామ్ వెంకట్ రామన్, మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, పటాన్ చెరు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, రామేశ్వరంబండ మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి, మాజీ ఎంపిటిసి అంతిరెడ్డిగారి అంతిరెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కర్ హనీఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీరామ్ వెంకట్ రామన్, మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో, పాఠశాలకు అవసరమగు మౌలిక వసతులను కల్పించడానికి తమ సంస్థ కృషి చేస్తుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడానికి జిల్లాల్లోని కొన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో టాయిలెట్స్ ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, మాజీ ఎంపిటిసి అంతిరెడ్డి, గ్రామ పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధికి తమ తోడ్పాటు అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ రెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన జడ్పీ సీఈవో

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల కాంప్లెక్స్ సమావేశానికి జడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి సిహెచ్.ఎల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించేందుకు తూప్రాన్ మండల విద్యాశాఖాధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఎల్లయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్యక్రమం కోసం నిర్దేశించిన మార్గదర్శకాలు, భద్రతా ప్రోటోకాల్‌లు, స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్స్ (ఎస్‌ఓపి)లు ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత,ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యానికి, వారి శ్రేయస్సుకు ప్రాముఖ్యతను కల్పించాలని సూచించారు. మండలంలో అంతటా నాణ్యమైన విద్యను అందించడంలో,విద్యార్థుల సంక్షేమాన్ని మెరుగుపరచడంలో, విద్యార్థుల పఠన అభ్యాసన నిబద్ధతను ప్రతిబింబిస్తూ, మార్గదర్శకత్వం సూచిస్తూ, విద్యార్థుల పట్ల మంచి ఆదరణ పొందాలని జెడ్పీ సీఈవో సిహెచ్.ఎల్లయ్య మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల ఎంఈఓ పర్వతి సత్యనారాయణ, ఎంపీడీవో కె.శేషాద్రి, పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యం, శ్రీనివాస్, మురళి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

టీజీఆర్ఎస్ గురుకుల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద ఉన్న టీజీ ఆర్ఎస్ గురుకుల పాఠశాలను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో వంట గదులను పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్స్ ని పరిశీలించారు.నిరుపయోగంగా ఉన్న టాయిలెట్స్ ని ఉపయోగంలోకి తీసుకొని నీటి సదుపాయం కల్పించాలని పాఠశాల సిబ్బంది కోరారు. పాఠశాల భవనానికి టాయిలెట్స్ కి దూరం ఎక్కువగా ఉండడంతో,టాయిలెట్స్ వరకు విద్యార్థులు వెళ్లడానికి రాత్రి సమయాల్లో చీకటిగా ఉండడంతో టాయిలెట్స్ కి వెళ్లేటప్పుడు ఇబ్బందులు కలుగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు.విద్యార్థుల కోరిక మేరకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ పాఠశాల భవనాల నుండి టాయిలెట్స్ వరకు మధ్యలో లైట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.పాఠశాల ఆవరణలో గ్రౌండ్ చాలా పెద్దగా ఉండడంతో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడానికి డోజర్,జెసిబిలతో చదును చేసే అవసరం ఉందని గుర్తించారు.పాఠశాలలో ఫర్నిచర్ సమస్య ఉన్నదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.జడ్పీ సీఈవో ఎల్లయ్య ఆదేశాలతో పట్టణంలోని పలు పాఠశాలలను సందర్శించినట్లు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో అవసరమైన నిధులతో కూడిన పనులకు మున్సిపల్ నుంచి అనుమతి తీసుకొని పరిష్కారానికి మార్గం చూపుతామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పాఠశాల సిబ్బందికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళి,మున్సిపల్ మేనేజర్ రఘువరన్,జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చైర్ పర్సన్

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 12వ వార్డు ఏబీ కాలనీలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలుసుకొని, కాలనీవాసుల అభీష్టం మేరకు అభివృద్ధి పనులను ప్రారంభించారు.నూతన డ్రైనేజీ పనులను ప్రారంభించారు. మున్సిపల్ ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యేడిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి సహకారంతో తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.జిల్లాలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,12 వ వార్డు కౌన్సిలర్ జమల్పూర్ లక్ష్మీబాయి నర్సోజీ,కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా,శ్రీశైలం గౌడ్, ఏబి కాలనీవాసులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ప్రత్యేక అధికారి విజయలక్ష్మి

నవతెలంగాణ హవేలీ ఘనపూర్

మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సరఫరా చేసే సరుకులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని, విద్యార్థులకు పండ్లు, స్నాక్స్ నాణ్యతతో కూడిన వాటిని అందజేయాలని సూచించారు.కొంతమంది కాంట్రాక్టర్ లు నాణ్యతలేని సరుకులను, పండ్లు అందజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆమె వెంట ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్,డిప్యూటీ తహసిల్దార్ నవీన్ కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-తూప్రాన్

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలులో భాగంగా మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో కె.శేషాద్రి మంగళవారం ప్రారంభించారు.తూప్రాన్ మండలంలోని అన్నీ గ్రామాలలో పశువుల పాకలు,అజోలా నిర్మాణాలు,నాడెపు,కంపోస్ట్ పిట్స్, నీటి నిల్వ గుంతలు మొదలు పెట్టడంతో పాటు అభివృద్ధి పనులకు మార్కింగ్ చేసి ప్రారంభించారు.ఇమాంపూర్ గ్రామంలో పశువుల పాక నిర్మాణానికి ఫోటోలు కొబ్బరికాయ కొట్టి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు.అలాగే గుండ్రెడ్డిపల్లిలో గ్రామం ప్రత్యేక అధికారి ఎంపీడీఓ శేషాద్రి,గ్రామ పంచాయితీ నూతన భవనానికి,సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మధుసూధన్, గుండ్రెడ్డిపల్లి, ఇమాంపూర్ పంచాయతీ కార్యదర్శిలు మహేశ్వరీ,లావణ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి,కృష్ణ,పలు గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ నర్సాపూర్:

హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ ఒకటవ తారీఖున నిర్వహించే మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు రామచంద్రం అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ మాలల హక్కుల పరి రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. మాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాని కోసమై వచ్చే డిసెంబర్ నెల ఒకటో తేదీన మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాలల సింహగర్జన కార్యక్రమానికి ఉద్యోగులు విద్యార్థులు కర్షకులు కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మాలల ఐక్యతను చాటుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెరుకు రామచందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బబ్బురి కృష్ణ, కళాకార్ కృష్ణ కుమార్, మల్లేశం, మైసయ్య, వెంకట్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం క్రియాశీలక సభ్యత్వ సమావేశం

పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌లో మంగళవారం బీజేవైఎం నర్సాపూర్ మండల్ అధ్యక్షులు రాజేష్ అధ్యక్షతన క్రియాశీల సభ్యత్వం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై బీజేవైఎం క్రియాశీలక సభ్యత్వాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేవైఎం క్రియాశీలక సభ్యత్వాలను చురుకుగా చేయాలని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో సభ్యత్వాన్ని నమోదు చేసి బీజేవైఎం బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు అర్వింద్ వాల్డాస్ , నర్సాపూర్ బిజెవైఎం ఉపాధ్యక్షులు ప్రవీణ్, లక్ష్మణ్. చారి, బీజేవైఎం జిల్లా నాయకులు అనిల్, రామచంద్రపూర్ బూత్ అధ్యక్షులు నాని, వేణు, నాగరాజు, దామోదర్, మహేష్, అఖిల్, వినయ్, నవీన్, పోచయ్య, రాకేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెండో రోజు వీరభద్రేశ్వర జాతరకు భక్తులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

రెండో రోజు కల్ బేమల్ గ్రామంలో వీరభద్రేశ్వర ఆలయ జాతర వైభవంగా కొనసాగుతుంది వీరభద్రేశ్వర జాతరకు ఆలయాన్ని విద్యుపాలతో సుందరంగా అలంకరించారు . మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో భగవంతుడికి నైవేద్యం సమర్పించి గ్రామ భక్తులు సమీప గ్రామ ప్రజలు జాతరకు తరలివచ్చి ఆలయంలో పూజలు చేసి దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం జాతర కార్యక్రమాలు కొనసాగనుంది. బుధవారం ఆలయం వద్ద పల్లకి సేవ ఊరేగింపు భజన కీర్తనలు, అన్నదాన కార్యక్రమాలు జరగనున్నట్లు సమీప భక్తులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జాతరలో పాల్గొనాలని వీరభద్రేశ్వర ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు ..

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం


రాయపోల్


చేర్యాల


మద్దూరు


జగదేవపూర్


అక్కన్నపేట


సిద్ధిపేట


గజ్వేల్‌రూరల్


మిరుదొడ్డి


మిరుదొడ్డి, లింగుపల్లి గ్రామంలో


గజ్వేల్


గజ్వేల్ పట్టణ కేంద్రంలో


గజ్వేల్ మంజీరా ఇంగ్లీష్ మీడియం

నవతెలంగాణ-రాయపోల్

దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమాన హక్కులు, రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డాయని దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు మధు శ్రీవాత్సవ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతీయ ఆత్మ అని ప్రతి ఒక్క భారత పౌరుడి మౌలిక హక్కుల సమహారమని తెలియజేయడం జరిగిందన్నారు. రాజ్యాంగం పై సమగ్ర అవగాహన కలిగి ఉండి తమ పరిసర ప్రాంత ప్రజలకు రాజ్యాంగం యొక్క అంశాలను తెలియజేస్తూ ప్రజలకు రాజ్యాంగం పై నిరంతర అవగాహన కల్పించే ప్రక్రియలో భాగస్వాములు అవుతారని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.మంగతా నాయక్, ఎం.సంపత్, కళాశాల అధ్యాపకులు ఎం.లక్ష్మీనారాయణ, డి.రాజు, జె. సుధాకర్, ఎస్.దయానంద్, బి.శివకుమార్, ఈ.శ్రీనివాసరెడ్డి, జే.భాగ్యమ్మ కే.శ్రీనివాస్, వి.అమూల్య తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని శభాష్ గూడెం ఎంపీపీఎస్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరాఠీ సంతోష్ మాట్లాడుతూ 26 నవంబర్ 1949న అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందన్నారు. 26 జనవరి 1950 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 26 నవంబర్ 2015 నుంచి భారత ప్రభుత్వం భారత రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించి అమలుపరుస్తుందన్నారు. రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాసి దేశంలో ఉన్న భిన్న సంస్కృతుల సాంప్రదాయాల ప్రజలందరికీ అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించి ఇచ్చారని, ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గంధాల రజిత, ఆయాలు గందాల లావణ్య, శ్వేత,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మద్దూరు: మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ ,న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన ,విశ్వాసం, స్వాతంత్రాన్ని, కల్పించిందని వారు కొనియాడారు. భారత రాజ్యాంగం. అందరికీ వ్యక్తిత్వాన్ని గౌరవాన్ని జాతి సమైక్య తను పెంపొందిస్తుందని. విద్యార్థులందరూ భారత రాజ్యాంగం రాజ్యాంగ విలువల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు కోరారు. హక్కులు విధుల పట్ల బాధ్యతగా ఉండాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అంబేద్కర్ కి పూల మాల వెయ్యడం జరిగింది. జై భీమ్ యూత్ కమిటీ అధ్యక్షులు మచ్చ హరీష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మనుగడలో భారత రాజ్యాంగానిది కీలకపాత్ర అని అన్నారు. దేశానికి ఆత్మ వంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలను అన్ని వర్గాలకు అందజేయాలని కోరుతూ అలాగే యువత సరైన మార్గంలో రాజ్యాంగం ఫలాలను ఆస్వాదించి మంచి భవిష్యత్తుని నిర్మించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలశం గౌడ్ మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, అలాగే కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కొంపల్లి కర్ణాకర్, పాల్గొన్నారు.

అక్కన్నపేట: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులన్నారు. మంగళవారం మండలంలోని మల్లంపల్లి, అంతకపేట గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు సుభిక్ష పాలన పొందుతున్నారు అంటే అంబేద్కర్ పుణ్యమే అన్నారు. ఇటీవల కొంతమంది భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారి కుట్రలు పసిగట్టి రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తూముల సదానందం, తొండూరు ఎల్లయ్య, డ్యాగల సారయ్య, మ్యాక రమేష్, చెప్యాల ప్రకాష్, ఖండే సుధాకర్, మాట్ల వెంకటస్వామి, గుండేటి సారయ్య, అనిల్ కుమార్, వెంకటయ్య, మధు, బెజ్జంకి సారయ్య, రాంబాబు నాయక్, భాస్కర్ నాయక్, కైలు నాయక్, జేరిపోతుల ఆంజనేయులు, తదితరులు, పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలే కాదని కోట్లాది పీడిత ప్రజల ఆశయాలకు ప్రతిబింబమని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసమన్నారు. ఆయన కృషి ఫలితంగా దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శివుడు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క రాములు గౌడ్, మండల మైనార్టీ నాయకులు అజ్గర్, గుండు లక్ష్మణ్, దళిత సంఘాల నేతలు, సల్ల శ్రీనివాస్, ప్రభు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపేట: ప్రపంచంలోకెల్ల భారత రాజ్యాంగం చాలా గొప్పదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాత బస్టాండ్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాల్లో సమానత్వం కల్పించిందని అన్నారు. భారతీయ విలువలు, ఆదర్శాలను ప్రతిబింబించేలా భారత రాజ్యాంగం రూపొందించుకొని 1949 నవంబర్ 26 నాడు ఆమోదించుకున్న రోజు దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విభీషణ్ రెడ్డి, తుంగ కనకయ్య, కోడూరి నరేష్, బైరి శంకర్, బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం, పాల్గొన్నారు.

మిరుదొడ్డి : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దళిత సంఘాల నాయకుడు మద్దెల రాజేశం ,దారస్వామి అస్క స్వామి ,సూకురి లింగములు అన్నారు. మంగళవారము మిరుదొడ్డి మండల కేంద్రంలోని బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించి, ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 2015 నుంచి భారత ప్రభుత్వం రాజ్యాంగాన్ని అధికారికంగా భారత రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26 ను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచిగా మారి ప్రపంచ దేశాలతో అభివృద్ధిలో పోటీపడి అభివృద్ధి చెందుతున్న దేశంగా మారిందన్నారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు సూకురి లింగం, దార స్వామి, అల్లిబిల్లి కుమార్, మద్దెల మహేష్, నర్మల చెంద్రం, అనిల్, విష్ణు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగుపల్లి గ్రామంలో :బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగునించిన భారత రాజ్యాంగ పరిరక్షణకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని జర్నలిస్టు మహేష్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రచించకపోతే అణగారిన వర్గాల జీవితాల్లో చీకటి మయంగా ఉండేది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు బాలకిషన్ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తు దళిత సంఘాల నాయకులు భాస్కర్ నవీన్, పెద్ద లింగన్న గారి పర్శయ్య తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన మాట్లాడుతూ రాజ్యాంగం మహిళలకు సమాజంలో ఆత్మగౌరవాన్ని సామాజిక సమానత్వాన్ని కల్పించేందుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులైన లక్ష్మణ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ నరేష్, ప్రముఖ దంత వైద్యులు శ్రీధర్, గజ్వేల్ పట్టణ లయన్స్ క్లబ్ బాధ్యుడు పరమేష్ చారి పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ అవకాశం రాజ్యాంగం కల్పించిందని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కళాశాల అభివృద్ధిలో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతున్నది రాజ్యాంగం ఒక్కటేనని కాబట్టి సమాజంలోని అందరూ రాజ్యాంగ తాత్వికతను, స్ఫూర్తిని అర్థం చేసుకున్నప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ లక్ష్మి,కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఉమారాణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

గజ్వేల్ పట్టణ కేంద్రంలో: బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవంను గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు యెల్లు రాం రెడ్డి, బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మన్నేం శశిధర్ రెడ్డి, బీజేపీ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, మహిళా జిల్లా కార్యదర్శి సుమతి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మార్కంటి ఏగొండ, బీజేవైఎం జిల్లా నాయకులు మఠం మహిపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మంజీరా ఇంగ్లీష్ మీడియం ఆధ్వర్యంలో: గజ్వేల్ పట్టణంలో మంజీరా ఇంగ్లీష్ మీడియం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో ర్యాలీగా వచ్చి అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అంబదాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.